ఆంధ్రప్రదేశ్ & తెలంగాణ లో
మీకు నిజం రాసే ధైర్యం ఉందా?
అందుకు
వార్త సంధ్య మీ వేదిక!
రండి — ప్రజల గళంగా,
నిజం కోసం మాతో కలవండి.
ఇప్పుడే రిపోర్టర్ గా చేరండి
vaarthasandhya@gmail.com

RNI TGTEL/25/A5065

vaartha sandhya
# వార్త సంధ్య
తెలుగు దిన పత్రిక
నిజం నిర్భయంగా మీ ముందుకు



SEGGEM KIRAN KUMAR
EDITOR & MD
VAARTHA SANDHYA , CM NEWS TV

Published From : Rangareddy e - paper.vaarthasandhya.com సంపుటి : 01 సంచిక : 177 సోమవారం 15 - 06 - 2026 ఎడిటర్ : సెగ్గెం కిరణ్ కుమార్ పేజీలు : 08 వెల : 6/-

Published From : Rangareddy e - paper.vaarthasandhya.com VOLUME : 01 Issue : 177 Monday 15 - 06 - 2026 Editor : Seggem Kiran Kumar Pages : 08 Price : 6/-

## హైదరాబాద్ జంట జలాశయాలకు పెరిగిన వరద ప్రవాహం



- అలర్ట్ జారీ
- భారీ వర్షాలతో ఉస్మాన్‌సాగర్, హిమాయత్‌సాగర్‌కు తాజా ఇన్‌ఫ్లో
- ప్రస్తుతం 800 క్యూసెక్కుల నీరు జలాశయాల్లోకి వస్తున్నట్టు వెల్లడి
- మూసీ నది పరీవాహక ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరిక
- పరిస్థితిని నిశితంగా గమనిస్తున్నామని తెలిపిన జలమండలి అధికారులు

**వార్త సంధ్య, హైదరాబాద్, జూన్ 14 :**
హైదరాబాద్ నగర శివారు ప్రాంతాల్లో శనివారం కురిసిన భారీ వర్షాలకు హైదరాబాద్ తాగునీటి అవసరాలు తీర్చే జంట జలాశయాలకు వరద ప్రవాహం పెరిగింది. ఉస్మాన్‌సాగర్ (గండిపేట), హిమాయత్‌సాగర్‌కు ఇన్‌ఫ్లో - మిగతా 2 లో

## మీనాక్షి నటరాజన్‌కు వెన్నుపోటు పొడిచింది రేవంత్ రెడ్డే



- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్
- మీనాక్షి నటరాజన్‌పై రేవంత్ కుట్ర అంటూ కేటీఆర్ వ్యాఖ్యలు
- ఆమెకు రాజ్యసభ సీటు రాకుండా బీజేపీతో రేవంత్ కుమ్మక్కయ్యారని ఆరోపణ
- కాంగ్రెస్ ప్రభుత్వం హామీల అమలులో పూర్తిగా విఫలమైందని విమర్శలు
- ఖైరతాబాద్‌లో ఉపఎన్నిక రావడం ఖాయమని జోస్యం
- ఓటర్ల జాబితాపై అప్రమత్తంగా ఉండాలని పార్టీ శ్రేణులకు పిలుపు

**వార్త సంధ్య, హైదరాబాద్, జూన్ 14 :**
తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సంచలన ఆరోపణలు చేశారు. సొంత పార్టీ నేత, రాహుల్ గాంధీకి సన్నిహితురాలైన మీనాక్షి నటరాజన్‌కు రేవంత్ రెడ్డి వెన్నుపోటు పొడిచారని, ఆమెపై తప్పుడు కేసు బనాయించి వేధించారని - మిగతా 2 లో

## వర్షాలు, ప్రకృతి విపత్తులపై
# సీఎం రేవంత్‌రెడ్డి సమీక్ష

- అధికారులకు కీలక ఆదేశాలు
- వర్షాకాలంలో తీసుకోవాల్సిన చర్యలపై అధికారులకు సీఎం దిశానిర్దేశం
- ప్రాజెక్టుల నిర్వహణ మాన్యువల్ ప్రకారం జరగాలని ఆదేశాలు
- ఉన్నతాధికారుల అనుమతి లేకుండా ఇంజినీర్లు ప్రాజెక్టులను వదిలివస్తే కఠిన చర్యలు
- వానల సమయంలో అధికారులు సరిగా పనిచేయలేదని సీఎం అసహనం వ్యక్తం



**వార్త సంధ్య, హైదరాబాద్, జూన్ 14 :**
వర్షాల నేపథ్యంలో ప్రాజెక్టుల వద్ద పటిష్ట చర్యలు తీసుకోవాలని అధికారులను సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. ప్రాజెక్టుల నిర్వహణ మాన్యువల్ ప్రకారం జరగాలని స్పష్టం చేశారు. వర్షాలు, ప్రకృతి విపత్తులపై సమీక్ష నిర్వహించిన సీఎం వర్షాకాలంలో తీసుకోవాల్సిన చర్యలపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. ప్రాజెక్టుల సీఈలు, ఎస్‌సీలు సీజన్‌లో స్థానికంగా ఉండాలని ఆయన ఆదేశించారు. ఉన్నతాధికారుల అనుమతి లేకుండా ఇంజినీర్లు ప్రాజెక్టులను వదిలివస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రాజెక్టుల నిర్వహణ, గేట్ల మరమ్మతులకు తక్షణమే నిధులు విడుదల చేస్తున్నట్లుగా వెల్లడించారు. ఇరిగేషన్ మెట్రో వాటర్ బోర్డు, ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు.క్షేత్రస్థాయిలో ఉండని అధికారులపై కఠిన చర్యలు : జూన్1న సమీక్ష సమావేశం నిర్వహించి వర్షాలపై ముందస్తు సమాచారం ఇచ్చామని, అయినప్పటికీ జూన్ 9న వానల సమయంలో అధికారులు సరిగా పనిచేయలేదని సీఎం అసహనం వ్యక్తం చేశారు. క్యూర్ ఏరియాలో మునిసిపల్, పోలీస్ అధికారుల మధ్య సమన్వయం - మిగతా 2 లో

## ఈ బలహీన ప్రధాని దేశాన్ని కాపాడలేరంటూ రాహుల్ గాంధీ ఫైర్



- హర్మూజ్ జలసంధిలో భారత నావికుల మృతిపై మోదీ సర్కార్‌ను నిలదీసిన రాహుల్ గాంధీ
- అమెరికాకు ప్రభుత్వం దాసోహం అంటోందని తీవ్ర విమర్శలు
- భారతీయుల మృతి పట్ల అమెరికాలో పశ్చాత్తాపం లేదని ఆవేదన
- ఈ ఘటనపై అమెరికా బేషరతుగా క్షమాపణ చెప్పాలని కాంగ్రెస్ డిమాండ్
- ప్రభుత్వ స్పందన బలహీనంగా ఉందని విపక్షాల ఆరోపణ

**వార్త సంధ్య, ఢిల్లీ, జూన్ 14 :**
హర్మూజ్ జలసంధిలో అమెరికా సైనిక దాడుల్లో ముగ్గురు భారతీయ నావికులు మరణించిన ఘటనపై లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, ప్రధాని నరేంద్ర మోదీ ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. ఈ విషయంలో కేంద్రం అమెరికాకు ఒక నమ్మకమైన సేవకుడిలా వ్యవహరిస్తోందని ఆయన ఆరోపించారు.ఈ ఘటనపై రాహుల్ గాంధీ 'ఎక్స్' వేదికగా స్పందించారు. అమెరికా ఏమాత్రం పశ్చాత్తాపం చూపకపోగా, వారి ఆదేశాలను పాటించని నౌకలను సహించబోమని అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో హెచ్చరించడాన్ని ఆయన తప్పుబట్టారు."అమెరికా దాడుల్లో మన ముగ్గురు - మిగతా 2 లో

## డెత్ వ్యాలీ... భూమిపై
# నరకం అంటే ఇదే!



- భూమిపై అత్యంత వేడి ప్రాంతంగా పేరుగాంచిన డెత్ వ్యాలీ
- 1913లోనే 56.7 డిగ్రీల సెల్సియస్ రికార్డు ఉష్ణోగ్రత నమోదు
- తెల్లవారుజామునే పనులు, ఏసీలు లేకుండా జీవించలేని పరిస్థితి
- తీవ్రమైన వేసవి ఉన్నా.. ఆహ్లాదకర శీతాకాలం, ప్రకృతి కోసం అక్కడే నివాసం

**వార్త సంధ్య, ఢిల్లీ, జూన్ 14 :**
భూమిపై అత్యంత వేడి ప్రదేశం ఏదని అడిగితే వెంటనే గుర్తొచ్చే పేరు అమెరికాలోని డెత్ వ్యాలీ. ఇక్కడ 1913 జూలై 10న రికార్డు స్థాయిలో 56.7 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత నమోదైంది. అలాంటి నిప్పుల కొలిమి లాంటి ప్రాంతంలోనూ కొన్ని వందల మంది ప్రజలు నివసిస్తున్నారంటే ఆశ్చర్యం కలగక మానదు. పర్యాటకులు కొద్దిసేపు ఉండి ఫోటోలు దిగి వెళ్ళిపోయే ఈ ప్రదేశంలో, స్థానికులు తమ జీవితాన్ని ఎలా గడుపుతున్నారో తెలుసుకోవడం ఆసక్తికరం. సముద్ర మట్టానికి దిగువన, చుట్టూ పర్వతాలు ఉండటంతో ఇక్కడ వేడి బయటకు పోకుండా చిక్కుకుపోతుంది. పొడి గాలి, ఇసుక, - మిగతా 2 లో

# ఫ్రాన్స్‌లో మోదీ పర్యటన



- ఫ్రాన్స్‌లోని నీస్ నగరంలో పర్యటిస్తున్న ప్రధాని మోదీ
- 'భారత్ ఇన్నోవేట్స్' కార్యక్రమాన్ని ప్రారంభించిన మోదీ, మేక్రాన్
- దేశంలో స్టార్టప్ వ్యవస్థ మరింత విస్తరిస్తుందన్న మోదీ
- ఇరు దేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలపై చర్చలు జరపనున్న నేతలు

**వార్త సంధ్య, ఢిల్లీ, జూన్ 14 :**
ప్రధాని నరేంద్ర మోదీ, ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మేక్రాన్ ఆదివారం ఫ్రాన్స్‌లోని నీస్ నగరంలో ఉన్న చారిత్రక 'విల్లా కెర్లియోస్'ను సందర్శించారు. ఈ సందర్భంగా ఇద్దరు నేతలు తేలికపాటి సంభాషణలో మునిగిపోయారు. విల్లాను కలియతిరుగుతూ ఆత్మీయంగా మాట్లాడుకున్నారు.విల్లా కెరిలోస్ అనేది 20వ శతాబ్దం ప్రారంభంలో నిర్మించిన ఒక అసాధారణమైన హౌస్ మ్యూజియం. క్రీస్తుపూర్వం 2వ శతాబ్దానికి చెందిన ఒక ప్రాచీన గ్రీకు ఉన్నత కుటుంబ నివాసాన్ని నమూనాగా తీసుకుని, ఎంతో - మిగతా 2 లో

## శ్రీశైలంలో కటాఫ్ వాల్ నిర్మాణమే ఉత్తమమంటున్న నిపుణులు



- నివేదిక వచ్చిన తర్వాత చర్యలు
- శ్రీశైలం డ్యాంలో కట్ ఆఫ్ వాల్ నిర్మాణమే ఉత్తమం అంటున్న నిపుణులు
- కాంక్రీటుతో నింపితే ఫలితం శూన్యమని వెల్లడి
- స్వతంత్ర నిపుణుల నివేదిక వచ్చిన తర్వాత తీసుకోనున్న చర్యలు

**వార్త సంధ్య, అమరావతి, జూన్ 14 :**
రెండు తెలుగు రాష్ట్రాలకు జీవధారగా పిలుచుకునే శ్రీశైలం ప్రాజెక్టు భద్రతపై కూటమి ప్రభుత్వం దృష్టి సారించింది. ప్లంజ్‌పూల్ స్పిల్‌వే వైపు విస్తరించకుండా కట్ ఆఫ్ వాల్ నిర్మాణమే ఉత్తమమని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. ఈ డ్యాంలో ప్రధానంగా అన్ని రకాల భద్రతా అంశాలపై కేంద్ర డ్యాం భద్రతా అథారిటీ, కేంద్ర జలసంఘం సూచనల మేరకు ఏర్పాటైన స్వతంత్ర నిపుణుల బృందం ప్రస్తుతం అధ్యయనం చేస్తోంది. ఇంటర్నేషనల్ - మిగతా 2 లో

## మా ఫేస్‌బుక్ పేజీని బ్లాక్ చేశారు



- కూటమి ప్రభుత్వంపై జగన్ ఆగ్రహం
- సోషల్ మీడియాలో కనిపించని వైసీపీ అధికారిక ఫేస్‌బుక్ పేజీ
- చంద్రబాబు ప్రభుత్వంపై జగన్ తీవ్ర ఆరోపణలు
- ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నిస్తున్నందుకే ఈ చర్యలన్న జగన్
- పేజీని వెంటనే పునరుద్ధరించాలని డిమాండ్

**వార్త సంధ్య, అమరావతి, జూన్ 14 :**
వైసీపీ అధినేత జగన్ ఏపీ కూటమి ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. తమ పార్టీ అధికారిక ఫేస్‌బుక్ పేజీని భారతదేశంలో కనిపించకుండా చేశారని, ఇది ప్రతిపక్షాల గొంతు నొక్కే - మిగతా 2 లో

## 'సారీ బ్రో అమరావతి
# అన్‌స్టాపబుల్'

- విష ప్రచారాలపై మంత్రి నారా లోకేశ్ స్ట్రాంగ్ కౌంటర్
- వర్షంలోనూ ఏమాత్రం ఆగని రాజధాని నిర్మాణ పనులు
- టాప్ గేర్‌లో అమరావతి, ఇక 'పాజ్' బటన్‌కు ఛాన్సే లేదన్న లోకేశ్
- వాన పడితే అమరావతి మునిగిందనే ట్రోలర్స్‌పై సెటైర్లు
- అమరావతి రాజధాని పనులు శరవేగంగా జరుగుతున్నాయన్న మంత్రి
- పనులపై జరుగుతున్న విష ప్రచారాన్ని ఆపాలని హితవు
- వర్షం వస్తే పనులు ఆగిపోతాయన్న వార్తలను ఖండించిన లోకేశ్
- పనుల పురోగతిని చూపిస్తూ 'ఎక్స్' వేదికగా వీడియో విడుదల



**వార్త సంధ్య, అమరావతి, జూన్ 14 :**
నవ్యాంధ్ర రాజధాని అమరావతి నిర్మాణ పనులు శరవేగంగా సాగుతున్నాయి. ఎక్కడా బ్రేకులు లేకుండా టాప్ గేర్‌లో దూసుకుపోతున్నాయి. రాష్ట్రంలో వర్షాలు పడుతున్నా సరే, రాజధాని పనులు ఆగే ప్రసక్తే లేదని కూటమి ప్రభుత్వం స్పష్టం చేస్తోంది. తాజాగా ఐటీ, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్స్, విద్య శాఖ మంత్రి నారా లోకేశ్ అమరావతి పనులపై ఒక ఆసక్తికరమైన వీడియోను సోషల్ మీడియాలో పంచుకున్నారు. అమరావతి మునిగిపోతుందంటూ విష ప్రచారం చేసే ట్రోలర్స్‌కు తనదైన శైలిలో సెటైర్లు వేశారు. 'సారీ బ్రో అమరావతి ఈజ్ అన్‌స్టాపబుల్' అంటూ గట్టి కౌంటర్ ఇచ్చారు. ఎక్కడా వెనకడుగు వేసే ప్రసక్తే లేదని కుండబద్దలు కొట్టారు. ఈ వీడియో, మంత్రి లోకేశ్ వ్యాఖ్యలకు సంబంధించిన పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి.అమరావతి నిర్మాణం ఇప్పుడు వేగంగా దూసుకెళ్తోంది. ఐదేళ్ల నిరీక్షణ తర్వాత రాజధాని కళకళలాడుతోంది. పనులు ఎక్కడా ఆపడం లేదు. పగలు, రాత్రి అనే తేడా లేకుండా కార్మికులు శ్రమిస్తున్నారు. భారీ - మిగతా 2 లో

# సంపాదకీయం

## పాత్రలు తారుమారు!

అఫ్ఘానిస్థాన్‌లోని మూడు ప్రావిన్సులపై పాకిస్థాన్ యుద్ధవిమానాలు వరుసగా రెండు రోజులు రాత్రివేళల్లో విరుచుకుపడటంతో అనేకమంది మరణించారు, పలువురు గాయపడ్డారు. 26మంది తెహ్రీక్--ఎ--తాలిబాన్ పాకిస్థాన్ (టీపీపీ) ఉగ్రవాదులను హతమార్చి, వారి స్థావరాలను నేలమట్టం చేశామని పాకిస్థాన్ ఎప్పటిలాగానే ప్రకటించింది. సామాన్యులను పొట్టనబెట్టుకున్నదనీ, మృతుల్లో పదిమందికి పైగా పిల్లలే ఉన్నారని అఫ్ఘానిస్థాన్ అంటోంది. అఫ్ఘానిస్థాన్‌మీద ఓపెన్ వార్ ప్రకటించిన పాకిస్థాన్ నెలన్నరగా ప్రశాంతత నెలకొని ఉన్న తరుణంలో, ఈ దాడులు జరపడంతో ఉభయదేశాల మధ్యా మళ్ళీ ఉద్రిక్తతలు రేగాయి. టీపీపీనుంచి ఎటువంటి కవ్వింపు చర్యలూ లేని సందర్భంలో కూడా పాకిస్థాన్ ఇంతటి భారీ విధ్వంసానికి పాల్పడటం పట్ల విశ్లేషకులు ఆశ్చర్యం వ్యక్తంచేస్తున్నారు. ఈ వైమానిక దాడుల్లో ప్రధానంగా పిల్లలు, మహిళలు మరణించిన విషయాన్ని తాను గుర్తించినట్టుగా ఓ నాలుగు ముక్కల ప్రకటన చేసిన ఐక్యరాజ్యసమితి అందులో పాకిస్థాన్ పేరు ప్రస్తావించకపోవడం విశేషం. విశ్వసనీయమైన ఇంటలిజెన్స్ సమాచారం ఆధారంగా అఫ్ఘాన్‌లోని ఉగ్రవాదుల రహస్యస్థావరాలను ధ్వంసం చేశామని పాకిస్థాన్ చెప్పుకున్నప్పటికీ, సమితి మాత్రం ఎవరు దాడులు చేశారన్న మాటే ప్రస్తావించలేదు. గత తొమ్మిదినెలల కాలంలో అఫ్ఘానిస్థాన్ మీద జరిగిన మూడవ అతిపెద్ద వైమానిక దాడి ఇది. ఇటీవల రష్యాతో తాలిబాన్ రక్షణ సంబంధిత ఒప్పందం కుదుర్చుకున్న నేపథ్యంలో పాకిస్థాన్ ఇలా అక్కసు తీర్చుకున్నట్టు కనిపిస్తోంది. ఇకమీదట పాకిస్థాన్ గతంలో మాదిరిగా మా జోలికి రావడం సాధ్యం కాదు, మా భూభాగాల్లోకి చొరబడి బాంబులు కురిపించడం జరిగే పని కాదు అని పదిరోజుల క్రితం ఆ ఒప్పందం కుదరగానే తాలిబాన్ నాయకులు భీకర ప్రకటనలు చేశారు. నిజానికి ఆ ఒప్పందం సాంకేతిక సాయానికి సంబంధించిందే అయినప్పటికీ, దశాబ్దాల క్రితం రష్యాతో భీకరంగా పోరాడిన తాలిబాన్ ఇప్పుడు తన రక్షణకోసం దానితో చేయికలపడం అందరినీ ఆశ్చర్యపరిచింది. అఫ్ఘానిస్థాన్‌లో పడివున్న రష్యన్ ఆయుధాలకు జీవం పోయడంతో ఆరంభమయ్యే ఈ సైనిక సాన్నిహిత్యం అనతికాలంలోనే మరింత విస్తరిస్తుందని ఆ సందర్భంలో ఉభయపక్షాలూ ప్రకటించాయి. ఒప్పందంలో లోతుపాతులు పెద్దగా ప్రచారంలోకి రాకపోయినప్పటికీ, అఫ్ఘాన్--పాకిస్థాన్ సంబంధాలు తీవ్ర ఘర్షణాత్మకంగా ఉన్న తరుణంలో ఇటువంటిది ఒకటి జరగడం, రష్యా చొరవచూపడం ఆశ్చర్యం. పాక్ వైమానిక దాడులనుంచి రక్షించుకోగల వ్యవస్థలు కానీ, ధీటుగా జవాబు చెప్పగల వైమానికదళం కానీ తాలిబాన్ వద్ద లేకపోవడంతో పాకిస్థాన్ చిత్తం వచ్చినట్టు రెచ్చిపోగలుగుతోంది. ఈ నేపథ్యంలో, మాస్కో చేయూత అఫ్ఘాన్‌కు ఎక్కడలేని శక్తినీ ఇస్తోంది. పాకిస్థాన్ ఇకమీద మా భూభాగంలోకి చొరబడి దాడులు చేయడానికి సాహసించదని మాస్కోనుంచి తిరిగిరాగానే అఫ్ఘాన్ రక్షణమంత్రి ఎంతో ఉత్సాహంగా ప్రకటించారు. టీటీపీ స్థావరాలమీద దాడులు చేయకుండా తనను ఏ శక్తీ ఆపలేదని వెనువెంటనే ప్రకటించిన పాకిస్థాన్, ఇప్పుడు ఆ పనిచేసి చూపించింది. అఫ్ఘానిస్థాన్ మళ్ళీ తాలిబాన్ చేతుల్లోకి వచ్చినందుకు పాక్ మాజీ ప్రధాని ఇమ్రాన్ ఖాన్ ఎంతో సంతోషంగా అల్లాకు అనేక కృతజ్ఞతలు తెలియచేసినప్పటికీ, అనతికాలంలోనే పాక్ పాలకులకు గతంలో మాదిరిగా తాలిబాన్ తన చెప్పుచేతల్లో ఉండబోదని అర్థమైపోయింది. స్నేహం పూర్తిగా చెడి, వైరం హెచ్చి, చివరకు పరిస్థితులు యుద్ధం వరకూ వచ్చాయి. పాకిస్థాన్‌లోని మూడులక్షలమంది అఫ్ఘాన్ శరణార్థులను వెనక్కునెట్టి, టీటీపీని సమూలంగా నాశనం చేయడం, తాలిబాన్‌ను గద్దెదించడం పాకిస్థాన్ లక్ష్యం. అమెరికా పేరు నేరుగా ప్రస్తావించకుండా, ఒక బలమైన శక్తి పాకిస్థాన్‌కు ఈ మిషన్ అప్పగించిందని తాలిబాన్ ప్రతినిధి ఇటీవల ఓ వ్యాఖ్య చేశారు. చైనా, ఇరాన్‌తో వ్యవహరించడానికి వ్యూహాత్మకంగా అత్యంత అవశ్యకమైన బగ్రామ్ వైమానిక స్థావరాన్ని తనకు అప్పగించాల్సిందిగా ట్రంప్ పలుమార్లు కోరి, హెచ్చరించినప్పటికీ తాలిబాన్ లొంగలేదు. ఇరాన్ యుద్ధంలో ఉన్న ట్రంప్ అది ముగియగానే మళ్ళీ బంగ్రామ్ మీద పడతారని, అంతలోగా పాకిస్థాన్ కార్యరంగాన్ని సిద్ధం చేసివుంచుతుందని అంచనా. ఈ నేపథ్యంలో రష్యా ఇప్పుడు సైనికపరంగానూ తాలిబాన్‌కు అండగా నిలుస్తూండటం కొత్త పరిణామం. అఫ్ఘాన్ కేంద్రంగా అమెరికా, రష్యా పాత్రలు తారుమారైన ఈ పరిణామం భౌగోళిక రాజకీయాల్లో శాశ్వత శత్రువులు ఉండరనడానికి నిదర్శనం.



# ‘సారీ బ్రో అమరావతి అన్‌స్టాపబుల్’



మొదటిపేజీ తరువాయి - యంత్రాలతో నిర్మాణ పనులు పరుగులు పెట్టిస్తున్నారు. అమరావతి నిర్మాణ ప్రయాణంలో ఇక ‘పాజ్’ అనే మాటే లేదని లోకేశ్ స్పష్టం చేశారు. స్పీడ్ పెంచిన అమరావతి, నవ్యాంధ్ర భవిష్యత్తుకు అసలైన గ్యారంటీ అని ఆయన ధీమా వ్యక్తం చేశారు. రాజధానిపై కొందరు కావాలనే విష ప్రచారం చేస్తున్నారు. చిన్నపాటి వర్షం పడితే చాలు, ‘అమరావతి మునిగిపోయింది’ అంటూ సోషల్ మీడియాలో ట్రోల్స్ చేస్తున్నారు. ఇలాంటి వారిపై మంత్రి నారా లోకేశ్ తనదైన శైలిలో వ్యంగ్యాస్త్రాలు సంధించారు. ట్రోల్ చేసే వారి కష్టాన్ని తాను గుర్తించానని ఎద్దేవా చేశారు. వర్షం పడినా ఏ సైట్‌లోనూ పనులు ఆగట్లేదని చాటేందుకే ఈ వీడియో పెట్టానన్నారు. పనికిమాలిన విష ప్రచారాలు ఇకనైనా కట్టిపెట్టాలని విమర్శకులకు హితవు పలికారు. అమరావతిలో ప్రతిష్ఠాత్మక భవనాల నిర్మాణాలు శరవేగంగా సాగుతున్నాయి. ఏ వర్షం వీటిని ఆపలేకపోతోంది. మంత్రి పంచుకున్న వీడియో ప్రకారం ముమ్మరంగా సాగుతున్న పనులు ఇవే. ఐకానిక్ టవర్స్ పనులు, అసెంబ్లీ, హైకోర్టు భవనాలు, ప్రధాన రహదారులు, రోడ్లు, భారీ రిజర్వాయర్లు, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ టవర్లు, ఏఐఎస్ టవర్లు, సీజీవో, జీవో, ఎన్జీఓ, గ్రూప్ డి టవర్స్, హ్యాపీనెస్ట్ ప్రాజెక్టు, మినిస్టర్ బంగ్లాస్ ఉన్నాయి. మంత్రి నారా లోకేశ్ పోస్ట్ చేసిన వీడియోలో వాయిస్ ఓవర్ ఉంది. అది విమర్శకుల చెంప చెల్లుమనిపించేలా సాగింది. “సారీ బ్రో ఏమనుకోవద్దు, అమరావతిలో పనులు అస్సలు ఆగడం లేదు. వర్షం పడితే చాలు పరిగెత్తుకొచ్చి ‘అమరావతి మునిగింది’ అంటూ ట్రోల్ చేసే మీ కష్టాన్ని గుర్తించాం. ఈరోజు ఎలాగైనా మీకు హెల్ప్ చేద్దామని ట్రై చేశాం. కానీ ఏం చేద్దాం. అన్ని సైట్లలో పనులు ముమ్మరంగా జరుగుతున్నాయి. ఐకానిక్ టవర్స్, అసెంబ్లీ పనులు, హైకోర్టు పనులు, రోడ్లు, రిజర్వాయర్లు ఇలా ఏ పనీ ఆగలేదు. ఎమ్మెల్యే టవర్లు, ఏఐఎస్ టవర్లు, సీజీవో టవర్స్, ఎన్జీఓ టవర్స్ ఎక్కడా పనులు ఆగలేదు. హ్యాపీనెస్ట్, మినిస్టర్ బంగ్లాస్ పనులు కూడా వేగంగా జరుగుతున్నాయి. అర్థమైందా బ్రో? అమరావతి ఈజ్ అన్‌స్టాపబుల్. ఇకనైనా ఏడవడం మానేసి మీ పని మీరు చూసుకోండి. జై అమరావతి.”ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడి విజన్, మంత్రి లోకేశ్ పర్యవేక్షణలో అమరావతి మళ్లీ పాత వైభవాన్ని సంతరించుకుంటోందని ఈ వీడియో స్పష్టం చేస్తోంది. ఏ అడ్డంకులు వచ్చినా రాజధాని నిర్మాణం ఆగదని ప్రభుత్వం మరోసారి కుండబద్దలు కొట్టింది.

# శ్రీశైలంలో కట్ ఆఫ్ వాల్ నిర్మాణమే ఉత్తమమంటున్న నిపుణులు

మొదటిపేజీ తరువాయి - కమిషన్ ఆఫ్ లార్జ్ డ్యామ్స్ డైరెక్టర్, ఛైర్మన్ డి.కె.శర్మ ఈ బృందంలో విధులను నిర్వర్తిస్తున్నారు. ఈ ప్యానెల్ ఏప్రిల్‌లో 2 రోజులు ప్రాజెక్టును పూర్తిస్థాయిలో పరిశీలించింది. నివేదిక వస్తే దాని ఆధారంగా చర్యలు తీసుకుంటామని జలవనరులశాఖ అధికారులు ఈ సందర్భంగా తెలిపారు. శ్రీశైలం ప్రాజెక్టులో ఎప్పటి నుంచో ప్లంజ్‌పూల్ (పెద్ద గొయ్యి) అంశం చర్చనీయాంశమవుతోంది. ప్రాజెక్టుకు ప్లంజ్‌పూల్ సమస్య కాదని, అది స్పిల్‌వే వైపు విస్తరించడమే అసలు సమస్య అని నిపుణులు తేగ్గేసి చెప్పారు. శ్రీశైలం డ్యాం నుంచి విడుదలయ్యే నీటి ప్రవాహ ఒత్తిడికి స్పిల్‌వే ముందు ప్లంజ్‌పూల్ అనేది ఏర్పడింది. 2018వ సంవత్సరంలో, 2025వ సంవత్సరంలో బేథమెట్రిక్ సర్వేలను చేశారు. అప్పట్లో 270 మీటర్ల వెడల్పు, 400 మీటర్ల పొడవు, 38 మీటర్ల లోతున్న ప్లంజ్‌పూల్ 2025 సర్వేలో 290మీ ఐ 450మీఐ38 మీటర్లుగా నిర్ణయించారు. ప్లంజ్‌పూల్ స్పిల్‌వే వైపు విస్తరిస్తున్నప్పటికీ లోతు మాత్రం గత 7 సంవత్సరాల కాలంలో ఏమీ మారకపోవడం గమనార్హం. స్పిల్‌వే ఫౌండేషన్ కన్నా అదనంగా 12 మీటర్ల లోతు ఉంది. అంతేకాకుండా గతంలోనే ప్లంజ్‌పూల్ సమస్య పరిష్కారానికి స్టీల్ సిలిండర్లను ఏర్పాటు చేశారు. వాటికి ఇంకా 16.5 మీటర్ల దూరంలో ప్లంజ్‌పూల్ ఉందని ఇటీవల చేపట్టిన తాజా అధ్యయనాల్లో రుజువైంది. దీని వల్ల తక్షణమే స్పిల్‌వేకు వచ్చే ప్రమాదం లేదని అధికారులు ఈ సందర్భంగా పేర్కొంటున్నారు. ఇక ఏప్రాన్ రక్షణకు గతంలో 62 స్టీల్ సిలిండర్లు కాంక్రీట్‌తో నింపి ఏర్పాటు చేశారు. దీనికి సంబంధించి తాజా అధ్యయనంలో వాటిలో 42 పూర్తిగా, 14 పాక్షికంగా ధ్వంసం కావడం గమనార్హం. అందుకుగాను శ్రీశైలం డ్యాంలోని ప్లంజ్‌పూల్‌ను పూడ్చివేయడంతో సమస్య పరిష్కారం కాదని నిపుణులు తేల్చారు. 2005వ సంవత్సరంలో ఓసారి పూడ్చితే అందులో పోసిన కాంక్రీటు ఏమైందో కూడా తెలియలేదని వివరిస్తున్నారు. అందుకే ప్రస్తుతం స్టీల్ సిలిండర్ల స్థానంలోనే కట్ ఆఫ్ వాల్ నిర్మాణంపై చర్చలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. గతంలో కేంద్ర డ్యాం భద్రతా నిపుణుల కమిటీ, జలసంఘం విశ్రాంత ఛైర్మన్ పాండ్యా గోడ నిర్మాణాన్నే ప్రతిపాదించడం విశేషం. దీనికి సంబంధించి తాజాగా ఇంటర్నేషనల్ కమిషన్ ఆన్ లార్జ్ డామ్స్ (ఐసీవోఎల్?డీ) చైర్మన్, డ్యామ్ నిపుణుడు డి.కె.శర్మ సైతం ఇదే అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ఇక స్పిల్‌వేకు, ప్లంజ్‌పూల్‌కు మధ్య సుమారు దాదాపు 110 అడుగుల ఎత్తు వరకు గోడను నిర్మించాలని అధికారులు



యోచిస్తున్నారు. అదే విధంగా 3 మీటర్ల వెడల్పుతో తవ్వి అందులో బెంటనైట్ అనే ద్రావణాన్ని నింపుతూ నిర్మించాలని నిపుణులు భావిస్తున్నారు. స్పిల్‌వేకు సమాంతరంగా నది గర్భంలో దిగువ రాతిలో 3 మీటర్ల మేర తవ్వడం ఎంతవరకు సాధ్యమని దానిపై సమాలోచనలు చేస్తున్నారు. ముఖ్యంగా ఈ అంశంపై అధికారులు పోలవరంలో డయాఫ్రం వాల్ నిర్మించిన బావర్ కంపెనీ ప్రతినిధులతోనూ సమగ్రంగా చర్చించారు. స్వతంత్ర నిపుణుల బృంద నివేదిక వచ్చిన తర్వాత ఆ మేరకు తగిన చర్యలను చేపడతామని అధికారులు తెలియజేశారు.

# ఈ బలహీన ప్రధాని దేశాన్ని కాపాడలేరంటూ రాహుల్ గాంధీ ఫైర్

మొదటిపేజీ తరువాయి - నావికులు చనిపోయి కొద్ది రోజులే అయింది. అయినా ఇంతవరకు వారి నుంచి కనీసం పశ్చాత్తాపం లేదు, క్షమాపణ లేదు. పైగా, మనకు ఆదేశాలు జారీ చేస్తున్నారు. “అమెరికా సైన్యం ఆదేశాలను తక్షణమే పాటించాలి. ఎలాంటి ఉల్లంఘనలైనా సహించేది లేదు” అన్న వారి మాటలు చూడండి. ఒక స్వతంత్ర దేశం ఇలాంటి భాషను ఎప్పటికీ సహించదు. కానీ మన బలహీన ప్రధాని మాత్రం నోరు మెదపడం లేదు. ఒక విధేయుడైన సేవకుడిలా వారి ఆదేశాలను వింటున్నారు, పాటిస్తున్నారు. ఈ బలహీన ప్రధాని దేశ గౌరవాన్ని కాపాడలేరు. ఎందుకంటే, దేశాన్ని అవమానించే వాళ్లే ఆయన నియంత్రణలో ఉన్నారు. అందుకే మన వాళ్లను చంపినా, మనల్ని అవమానించినా ఆయన మౌనంగా ఉండిపోతున్నారు. ఇది దేశ ప్రజలందరూ గమనించాలి” అంటూ రాహుల్ గాంధీ ట్వీట్ చేశారు. కాంగ్రెస్ పార్టీకి చెందిన ఇతర నేతలు కూడా కేంద్రంపై విరుచుకుపడ్డారు. ఈ ఘటనపై అమెరికా బేషరతుగా క్షమాపణ చెప్పాలని పవన్ ఖేరా డిమాండ్ చేశారు. విదేశాంగ మంత్రి జైశంకర్ స్పందన చాలా బలహీనంగా ఉందని, ఆయన కేవలం “ఇది సమర్థనీయం కాదు” అనడం సరికాదని అన్నారు. మరో నేత మనీశ్ తివారీ మాట్లాడుతూ, అమెరికా మంత్రి వ్యాఖ్యలు బెదిరింపుగా ఉన్నాయని, నావికుల మృతికి వారే కారణమన్నట్లుగా ఉన్నాయని ఆరోపించారు. మరోవైపు, ఈ ఘటనపై భారత విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్ అమెరికాతో మాట్లాడి, నావికుల మృతిపై తీవ్ర నిరసన తెలిపినట్లు వెల్లడించారు. వాణిజ్య నౌకలపై ప్రాణాంతక దాడులు సమర్థనీయం కాదని స్పష్టం చేసినట్లు తెలిపారు. మధ్యప్రాచ్యంలో ఉద్రిక్తతల నేపథ్యంలో జరిగిన ఈ ఘటన, ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వ విదేశాంగ విధానంపై ప్రతిపక్షాలకు



ప్రధాన అస్త్రంగా మారింది.

## వర్షాలు, ప్రకృతి విపత్తులపై సీఎం రేవంత్‌రెడ్డి సమీక్ష



మొదటిపేజీ తరువాయి - లేదని అన్నారు. వాటర్ లాగింగ్ పాయింట్, బ్లాక్ స్పాట్లు, ట్రాఫిక్ జామ్ ఏర్పడే ప్రాంతాల డేటా ఆధారంగా వర్షాల సమయంలో పనిచేయాలని ఆయన అధికారులకు దిశానిర్దేశం చేశారు. విద్యుత్‌శాఖ పూర్తి స్థాయిలో సన్నద్ధం కావాలని సూచించారు. క్షేత్రస్థాయిలో ఉండని అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఉన్నతాధికారులను ఆదేశించారు. వర్షం సమయంలో ట్రాఫిక్ ఉన్నతాధికారులు నుంచి కింది స్థాయి సిబ్బంది వరకు క్షేత్రస్థాయిలో ఉండాల్సిందేనన్నారు. అవసరం అయితే తాను కూడా వచ్చి పరిశీలిస్తానన్నారు. వర్షం వల్ల ట్రాఫిక్ జామ్ అయితే బాధ్యులపై చర్యలు తప్పవని రేవంత్ రెడ్డి హెచ్చరించారు. మానవ తప్పిదాల వల్ల సమస్య వస్తే సహించేది లేదన్నారు. ట్రాఫిక్ డిపార్ట్‌మెంట్‌లో తక్షణమే ఖాళీల భర్తీ చేయాలన్నారు.

## మీనాక్షి నటరాజన్‌కు వెన్నుపోటు పొడిచింది రేవంత్ రెడ్డే

మొదటిపేజీ తరువాయి - విమర్శించారు. ఆమెకు మధ్యప్రదేశ్ నుంచి రాజ్యసభ సీటు రాకుండా అడ్డుకునేందుకు బీజేపీతో కుమ్మక్కయ్యారని ఆరోపించారు. ఆదివారం ఖైరతాబాద్ నియోజకవర్గ పార్టీ కార్యకర్తల సమావేశంలో కేటీఆర్ మాట్లాడారు. రేవంత్ రెడ్డి



అవినీతి, భూ ఒప్పందాలపై మీనాక్షి నటరాజన్ కాంగ్రెస్ అధిష్ఠానానికి ఫిర్యాదు చేశారని, దీనికి ప్రతీకారంగానే హైదరాబాద్‌లో ఆమెపై తప్పుడు కేసు పెట్టించారని అన్నారు. సొంత పార్టీ నేతలనే వెన్నుపోటు పొడిచే నైజం రేవంత్ రెడ్డిదని ఆయన దుయ్యబట్టారు. హిట్లర్ తన ఆదర్శం అని సీఎం చెప్పడం సిగ్గుచేటని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ పాలనను ‘అట్టర్ ఫ్లాప్ సినిమా’గా అభివర్ణించిన కేటీఆర్, ప్రభుత్వం హామీల అమలులో పూర్తిగా విఫలమైందని అన్నారు. ఏడాదికి 2 లక్షల ఉద్యోగాల హామీ ఏమైందని, కనీసం 4,000 ఉద్యోగాలు కూడా భర్తీ చేయలేదని ప్రశ్నించారు. రూ.4,000 నిరుద్యోగ భృతి హామీని కూడా విస్మరించారని మండిపడ్డారు. కోటి మంది మహిళలను లక్షాధికారులను చేశామని నిరూపిస్తే తాను రాజీనామా చేస్తానని సవాల్ విసిరారు. ఖైరతాబాద్‌లో ఉపఎన్నిక రావడం ఖాయమని కేటీఆర్ జోస్యం చెప్పారు. ప్రజాతీర్పును ధిక్కరించి దానం నాగేందర్ కాంగ్రెస్‌లోకి ఫిరాయించడమే దీనికి కారణమని స్పష్టం చేశారు. జూన్ 25 నుంచి జరిగే ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమంలో చురుగ్గా పాల్గొనాలని, డిజిటల్ సభ్యత్వ నమోదును రికార్డు స్థాయిలో చేపట్టాలని పార్టీ శ్రేణులకు ఆయన దిశానిర్దేశం చేశారు.

# హైదరాబాద్ జంట జలాశయాలకు పెరిగిన వరద ప్రవాహం

మొదటిపేజీ తరువాయి - పెరగడంతో అధికారులు మూసీ నది పరీవాహక ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేశారు. లోతట్టు ప్రాంతాల ప్రజలు జాగ్రత్తగా ఉండాలని హెచ్చరికలు జారీ చేశారు. హైదరాబాద్ జలమండలి అధికారులు ఎప్పటికప్పుడు నీటి మట్టాలను, ఇన్‌ఫ్లోను నిశితంగా గమనిస్తున్నారు. ఆదివారం ఉదయం 6 గంటల సమయానికి అందిన సమాచారం ప్రకారం.. జలాశయాల్లోకి సుమారు 800 క్యూసెక్కుల వరద నీరు వచ్చి చేరుతోంది. ఉస్మాన్‌సాగర్ పూర్తిస్థాయి నీటిమట్టం (ఖీూ) 1,790 అడుగులు కాగా, ప్రస్తుతం 1,784.30 అడుగుల వద్ద నీరు ఉంది. అదేవిధంగా, హిమాయత్‌సాగర్ పూర్తిస్థాయి నీటిమట్టం 1,763.50 అడుగులు కాగా, ప్రస్తుతం 1,760.60 అడుగుల వద్ద కొనసాగుతోంది. ఈ నేపథ్యంలో జలమండలి ఎండీ అశోక్ రెడ్డి.. జీహెచ్‌ఎంసీ, రెవెన్యూ, పోలీస్, హైడ్రా విభాగాలను అప్రమత్తం చేశారు. అందరూ సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. ఈ రుతుపవనాల సీజన్‌లో జలాశయాలకు ఇదే మొదటి చెప్పుకోదగ్గ వరద ప్రవాహం. ప్రస్తుతానికి గేట్లు తెరిచేంత ప్రమాదం లేదని, ఒకవేళ పరిస్థితిని బట్టి గేట్లు ఎత్తివేయాల్సి వస్తే ఆ సమాచారాన్ని ముందుగానే ప్రజలకు తెలియజేస్తామని అధికారులు స్పష్టం చేశారు.



# ఏపీకి వర్ష సూచన.. పలు జిల్లాలకు హెచ్చరిక

**దక్షిణ కోస్తాంధ్ర నుంచి తమిళనాడు వరకు విస్తరించిన అల్పపీడనం**

**ఏపీలోని పలు జిల్లాలకు వర్ష సూచన జారీ**

**కొన్ని జిల్లాల్లో ఉరుములతో కూడిన మోస్తరు వర్షాలు**

**మరికొన్ని చోట్ల తేలికపాటి జల్లులు పడే అవకాశం**

**ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారుల సూచన**

దక్షిణ కోస్తాంధ్ర నుంచి తమిళనాడు వరకు అల్పపీడనం విస్తరించిందని, దీని ప్రభావంతో రాష్ట్రంలోని పలు జిల్లాల్లో వర్షాలు కురిసే అవకాశం ఉందని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ (ఏపీఎస్డీఎంఏ) మేనేజింగ్ డైరెక్టర్ ప్రఖర్ జైన్ తెలిపారు. సోమవారం పలు ప్రాంతాల్లో వర్షాలు పడతాయని ఆయన వెల్లడించారు. మన్యం, అల్లూరి, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, ఏలూరు, కృష్ణా, ఎన్టీఆర్, పల్నాడు, ప్రకాశం, మార్కాపురం, నెల్లూరు, నంద్యాల, తిరుపతి జిల్లాల్లో అక్కడక్కడా ఉరుములతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొన్నారు. అదేవిధంగా శ్రీకాకుళం, పోలవరం, అనకాపల్లి, కాకినాడ, కోనసీమ, గుంటూరు, బాపట్ల, చిత్తూరు జిల్లాల్లోని కొన్ని ప్రాంతాల్లో ఉరుములతో కూడిన తేలికపాటి జల్లులు పడే అవకాశం ఉందని వివరించారు. వర్షాలు, పిడుగులతో కూడిన ఉరుముల సమయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు. చెట్ల కింద, భారీ హోర్డింగుల సమీపంలో నిలబడటం సురక్షితం కాదని హెచ్చరించారు.



## మా ఫేస్‌బుక్ పేజీని బ్లాక్ చేశారు

ఝమొదటిపేజీ తరువాయి - చర్యేనని ఆయన ఆరోపించారు. ప్రభుత్వ వైఫల్యాలను, అవినీతిని ప్రశ్నిస్తున్నందుకే కక్షపూరితంగా ఇలాంటి చర్యలకు పాల్పడుతున్నారని మండిపడ్డారు. ఈ ఏడాది ప్రారంభంలో తమ పార్టీ ఇన్‌స్టాగ్రామ్ ఖాతాను తొలగించారని, ఇప్పుడు ఫేస్‌బుక్ పేజీని లక్ష్యంగా చేసుకున్నారని జగన్ ఒక ప్రకటనలో తెలిపారు. “ఇది కేవలం వైసీపీపై జరిగిన దాడి కాదు. ప్రజాస్వామ్య విలువలు, భావప్రకటనా స్వేచ్ఛపై జరిగిన దాడి” అని ఆయన పేర్కొన్నారు. ఇలా ప్రతిపక్ష పార్టీ అధికారిక ఖాతాలను నిలిపివేయడం ప్రమాదకరమని, ఇది పూర్తిగా అప్రజాస్వామికమని అన్నారు. అమరావతి రాజధాని ఖర్చులు, డీఎస్సీ ప్రక్రియలో అవకతవకలు, టీటీడీ నెయ్యి టెండర్లు వంటి అంశాలపై ఆధారాలతో సహా అవినీతిని బయటపెడుతుండటంతోనే ప్రభుత్వం ఇలాంటి చర్యలకు దిగుతోందని జగన్ ఆరోపించారు. ప్రభుత్వ అప్రజాస్వామిక చర్యలపై న్యాయపరంగా, రాజ్యాంగబద్ధంగా పోరాడతామని ఆయన స్పష్టం చేశారు. బెదిరింపులు, సెన్సార్‌షిప్‌తో తమ గొంతును అణచివేయలేరని, ప్రజా సమస్యలపై ప్రభుత్వాన్ని నిలదీయడంలో వెనక్కి తగ్గేది లేదని తేల్చి చెప్పారు. ప్రజాస్వామ్య స్ఫూర్తిని కాపాడేందుకు, తమ ఫేస్‌బుక్ పేజీని తక్షణమే పునరుద్ధరించాలని జగన్ డిమాండ్ చేశారు.

## ఫ్రాన్స్‌లో మోదీ పర్యటన

ఝమొదటిపేజీ తరువాయి - నిశితంగా ఆధునిక కాలంలో దీన్ని పునఃసృష్టించారు. ఫ్రాన్స్‌లోని ఫ్రెంచ్ రివేరా తీరంలో, నైస్ మరియు మొనాకో నగరాల మధ్య ఉన్న బ్యూలీ-సర్-మెర్ అనే ప్రాంతంలో ఈ విల్లా ఉంది. మధ్యధరా సముద్రానికి అభిముఖంగా ఒక రాతి ద్వీపకల్పంపై కొలువై ఉన్న ఈ భవనం, ప్రస్తుతం చారిత్రక కట్టడంగా వర్గీకరించబడింది. దీని యాజమాన్య హక్కులను ‘ఇన్‌స్టిట్యూట్ డి ఫ్రాన్స్’ కలిగి ఉంది. అంతకుముందు, నీస్‌లో జరిగిన ‘భారత్ ఇన్నోవేట్స్’ కార్యక్రమాన్ని మోదీ, మేక్రాన్ సంయుక్తంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ప్రధాని మోదీ మాట్లాడుతూ.. భారత్‌లో సంస్కరణల వేగం తగ్గబోదని స్పష్టం చేశారు. దేశంలోని స్టార్టప్ వ్యవస్థ మరింత విస్తరణకు సిద్ధంగా ఉందన్నారు. గత 11-12 ఏళ్లలో బలమైన ఆవిష్కరణల వ్యవస్థను నిర్మించుకున్నామని, ప్రపంచంలోనే మూడో అతిపెద్ద స్టార్టప్ వ్యవస్థగా భారత్ అవతరించిందని గుర్తు చేశారు. ప్రపంచ సవాళ్లకు సాంకేతిక పరిష్కారాలు అభివృద్ధి చేసేందుకు తమతో కలిసి పనిచేయాలని ప్రపంచ ఆవిష్కర్తలను ఆయన ఆహ్వానించారు. ఈ కార్యక్రమానికి ప్రధాని మోదీ హాజరుకావడం ఫ్రాన్స్‌కు ఎంతో గౌరవకారణమని అధ్యక్షుడు మేక్రాన్ అన్నారు. భారత నేతగా 12 ఏళ్లు పూర్తి చేసుకున్నందుకు మోదీని అభినందించారు. ఇరు దేశాల మధ్య సంబంధాలను బలోపేతం చేయడంలో మోదీ పాత్రను ఆయన ప్రశంసించారు. అధ్యక్షుడు మేక్రాన్ ఆహ్వానం మేరకు ప్రధాని మోదీ శనివారం ఫ్రాన్స్ చేరుకున్నారు. ఈ పర్యటనలో భాగంగా ఇరు నేతలు ద్వైపాక్షిక సంబంధాలపై సమీక్ష జరపనున్నారు. ఈ కార్యక్రమానికి ముందు మోదీ పలువురు ఇన్వెస్టర్లు, వెంచర్ క్యాపిటల్ అధిపతులతో కూడా సమావేశమయ్యారు.

## డెత్ వ్యాలీ... భూమిపై నరకం అంటే ఇదే!

ఝమొదటిపేజీ తరువాయి - ఉప్పు నేలలు సూర్యరశ్మిని పరావర్తనం చెందించడంతో ఉష్ణోగ్రతలు తీవ్ర స్థాయికి చేరుకుంటాయి. ఇంట్లో నుంచి బయటకు అడుగుపెడితే, ఒకేసారి కొన్ని హెయిర్ డ్రయర్‌లతో ముఖంపై వేడిగాలి కొట్టినట్లు లేదా ఎప్పుడూ తెరిచి ఉంచిన ఓవెన్ ముందు నిలబడినట్లు అనిపిస్తుందని స్థానికులు చెబుతారు. ఇక్కడ చెమట పట్టినా, వెంటనే ఆవిరైపోవడంతో శరీరంపై తేమ కనిపించదు. కానీ, శరీరం తీవ్ర ఒత్తిడికి గురవుతుంది. సూర్యోదయం వేళకే ఉష్ణోగ్రతలు 38 డిగ్రీల వరకు నమోదవుతాయి. లోహపు వస్తువులను తాకితే చేతులు కాలిపోతాయి. ఈ తీవ్రమైన పరిస్థితులకు అలవాటుపడిన స్థానికులు తమ జీవనశైలిని పూర్తిగా మార్చుకున్నారు. పనులు, ఇతర అవసరాల కోసం తెల్లవారుజామున లేదా సూర్యాస్తమయం తర్వాతే బయటకు వెళతారు. ఇళ్లలో నిరంతరం ఏసీలు పనిచేయాల్సిందే. కిటికీలకు నల్లటి కర్టెన్లు వాడతారు. విద్యుత్ సరఫరా నిలిచిపోతే అత్యవసర పరిస్థితిగా భావిస్తారు. ఎందుకంటే ఏసీ ఆగిపోతే ఇళ్లలోని ఉష్ణోగ్రత నిమిషాల్లోనే ప్రమాదకర స్థాయికి చేరుకుంటుంది. ఇంతటి కఠిన పరిస్థితులు ఉన్నా, ఇక్కడి ప్రజలు ఈ ప్రాంతాన్ని విడిచి వెళ్లరు. వేసవిలో నరకంలా ఉన్నా, శీతాకాలం మాత్రం ఎంతో ఆహ్లాదకరంగా ఉంటుంది. ఎడారి ప్రకృతి సౌందర్యం, రాత్రిపూట నక్షత్రాలతో నిండిన ఆకాశం, ప్రశాంతమైన వాతావరణం తమను ఇక్కడే ఉండేలా చేస్తాయని వారు చెబుతారు. పర్యాటకులకు అదొక వింత అనుభూతి అయితే, స్థానికులకు మాత్రం ఆ మృత్యులోయే వారి ఇల్లు.

## విధానపరమైన నిర్ణయాలతోనే ఇంగ్లీష్ భాష సులువు-కర్నాటి సురేంద్రబాబు




**హైదరాబాద్ సిటీ ప్రతినిధి ( వార్త సంధ్య) జూన్ 14. :** తన 40 సంవత్సరాల అనుభవంతో రెండు సంవత్సరాలుగా దాదాపు 250 మంది ప్రభుత్వ స్కూల్లలో చదువుతున్న విద్యార్థులను ఇంగ్లీష్ నేర్చుకోవడంలో పీహెచ్డీ విద్యార్థులతో సమానంగా తీర్చిదిద్ద గలిగానని ప్రముఖ విద్యావేత్త పినాకిని ట్రస్ట్ చైర్మన్ కర్నాటి సురేంద్రబాబు అన్నారు. దీనికి ఉదాహరణగా తన దగ్గర ఇంగ్లీష్ నేర్చుకున్న 3,4,5 తరగతుల విద్యార్థులు రెండుసార్లు ఉస్మానియా విశ్వవిద్యాలయం ఇంగ్లీష్ ప్రొఫెసర్లు,ఎం.ఏ ఇంగ్లీష్ విద్యార్థులతో నేరుగా చర్చించి రికార్డ్ సృష్టించారన్నారు. ఈ మేరకు సోమాజిగూడ,ప్రెస్ క్లబ్ లో ఆయన ప్రొఫెసర్,కార్పొరేట్ ట్రైనర్ డా.వెంకటేశ్వర్లు తో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు.ప్రస్తుత ప్రపంచంలో గ్లోబలైజేషన్లో భాగంగా విద్యార్థులకు ఇంగ్లీష్ భాష అతి ముఖ్యమైనదిగా మారింది అని అన్నారు. ప్రభుత్వ స్కూళ్లలో ఇతర బోధనా అంశాలు ఎలా ఉన్నా విద్యార్థులు ఇంగ్లీష్కు దూరమై కార్పొరేటర్ స్కూల్ ల విద్యార్థులతో పోటీ పడలేక చతికిల బడుతున్నారన్నారు. అందుకే తాను అత్యంత సులువైన పద్ధతిలో ఇంగ్లీషను నేర్పించే విధానాలను ప్రభుత్వ దృష్టిలో ఉంచడానికి సిద్ధంగా ఉన్నానని రెండు రాష్ట్రాల ముఖ్యమంత్రులు తమ రాష్ట్రాల విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని సరైన విధానపరమైన నిర్ణయాలు తీసుకోవాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో ప్రభుత్వ విద్యార్థులు ఇంగ్లీషులో తమ నైపుణ్యతను ప్రదర్శించారు.

## నూతన పోలీస్ స్టేషన్ల ఏర్పాటుకు స్థలాల పరిశీలన

### ప్రభుత్వ విప్ చింతకుంట విజయ రమణారావు

### పోలీస్ స్టేషన్ల నిర్మాణానికి అనువైన స్థలాలపై సమగ్ర నివేదిక సమర్పించాలని అధికారులకు ఆదేశం




**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి, జూన్ 14 (వార్త సంధ్య) :** రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని పెద్దపల్లి జిల్లాలో నూతన పోలీస్ స్టేషన్ల ఏర్పాటు కోసం ప్రతిపాదించిన స్థలాలను ప్రభుత్వ విప్,శాసనసభ్యులు చింతకుంట విజయ రమణారావు,జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష, రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా ఎలిగేడు మండలంలో ఏర్పాటు చేయనున్న నూతన పోలీస్ స్టేషన్‌కు ప్రతిపాదించిన స్థలాన్ని, పెద్దకల్వలలోని ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ సమీపంలో ఏర్పాటు చేయనున్న నూతన పోలీస్ స్టేషన్ స్థలాన్ని, పెద్దపల్లిలోని వ్యవసాయ మార్కెట్‌లో మహిళా పోలీస్ స్టేషన్ సమీపంలో ఏర్పాటు చేయనున్న నూతన పోలీస్ స్టేషన్ స్థలాన్ని, అలాగే పెద్దపల్లి మండలంలోని బంధంపల్లి గ్రామంలో ఏర్పాటు చేయనున్న రూరల్ పోలీస్ స్టేషన్ స్థలాన్ని పరిశీలించారు.ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ చింతకుంట విజయ రమణారావు మాట్లాడుతూ, ప్రజలకు మరింత మెరుగైన భద్రతా సేవలు అందించేందుకు నూతన పోలీస్ స్టేషన్ల ఏర్పాటు అవసరమని తెలిపారు.పోలీస్ స్టేషన్ల నిర్మాణానికి సంబంధించి అనువైన స్థలాల ఎంపికపై సమగ్ర నివేదికను సోమవారం సాయంత్రంలోపు సమర్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.నూతన పోలీస్ స్టేషన్ల ఏర్పాటు ద్వారా ప్రజలకు పోలీస్ సేవలు మరింత చేరువవుతాయని, శాంతిభద్రతల పరిరక్షణలో ఇది కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, సుల్తానాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రకాశ్ రావు,పెద్దపల్లి రెవెన్యూ డివిజనల్ అధికారి బి. గంగయ్య,పోలీస్ అధికారులు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రావుల చెరువు కట్ట అభివృద్ధి పనులను పరిశీలించిన రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు




**మంథని, జూన్ 14 (వార్త సంధ్య) :** రాష్ట్ర ఐటి శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆదివారం ఉదయం మంథని రావుల చెరువు కట్ట అభివృద్ధి పనుల పురోగతిని ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలని,సత్వరం పనులు పూర్తిచేయాలని,స్థానిక ప్రజలు సహకరించాలని కోరారు,సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల డ్రైనేజీ దారి మల్లించాలని,వెంటనే పనులు ప్రారంభించాలని మున్సిపల్ చైర్మన్ ఒడ్నాల శ్రీనివాస్ ను ఆదేశించారు,అయన వెంట కౌన్సిలర్లు మారుపాక నీహారిక,జంబోజు శ్రీమతి,ఎయంసి చైర్మన్ కుడుదుల వెంకన్న, టిజిఆర్ సి సలహాదారు శశిభూషణ్ కాచె, మండల కాంగ్రేస్ అధ్యక్షులు ఐలి ప్రసాద్ పాల్గొన్నారు

## సేవే లక్ష్యంగా లయన్స్ క్లబ్

### ఉమ్మడి ఖమ్మం జిల్లా లయన్స్ శిక్షణా కార్యక్రమం ఘనంగా నిర్వహణ



**భద్రాద్రి జిల్లా బ్యూరో, జూన్ 14 (వార్త సంధ్య) :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెంలోని సూర్య ప్యాలెస్ హోటల్‌లో ఉమ్మడి ఖమ్మం జిల్లా లయన్స్ ఇంటర్నేషనల్ అధ్యక్షులు, కార్యదర్శులు, ఖజాంచీల (ప్రెసిడెంట్స్, సెక్రటరీస్, ట్రెజరర్స్) శిక్షణా కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని లయన్ ఎడవల్లి కృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించగా, ముఖ్య అతిథిగా జిల్లా గవర్నర్ కేవీ



ప్రసాద్ పాల్గొన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా పరిధిలోని సుమారు 40 లయన్స్ క్లబ్‌ల నుంచి అధ్యక్షులు, కార్యదర్శులు, ఖజాంచీలు, రీజినల్ చైర్మన్లు (ఆర్‌సీ), జోన్ చైర్మన్లు (జెడ్‌సీ), మాజీ జిల్లా గవర్నర్లు (పీడీజీలు) హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా గవర్నర్ కేవీ ప్రసాద్ మాట్లాడుతూ, లయన్స్ క్లబ్ సేవా కార్యక్రమాలు సమాజ అభివృద్ధికి ఎంతో దోహదపడుతున్నాయని పేర్కొన్నారు. ప్రజల సమస్యల పరిష్కారంలో సేవా సంస్థల పాత్ర కీలకమని అన్నారు. కాబోయే వైస్ డిస్ట్రిక్ట్ గవర్నర్-1 ఎం. ప్రభాకర్ రెడ్డి, వైస్ డిస్ట్రిక్ట్ గవర్నర్-2 ఎడవల్లి కృష్ణ, వైస్ డిస్ట్రిక్ట్ గవర్నర్-3 లగడపాటి ప్రభాకర్ మాట్లాడుతూ, లయన్స్ క్లబ్ ద్వారా సమాజానికి సేవ చేయడం ఎంతో సంతృప్తినిస్తుందని తెలిపారు. ప్రజాసేవలో లభించే ఆనందం మరెక్కడా దొరకదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ గవర్నర్-1 సతీష్ కుమార్, మాజీ జిల్లా గవర్నర్లు మోహన్ రెడ్డి, శివ ప్రసాద్, కోటేశ్వరరావు, గోపాల్ రెడ్డి, రాఘవరెడ్డి, జీఎల్‌టీ కోఆర్డినేటర్ శివశంకర్, ఆర్‌సీలు, జెడ్‌సీలు, డీసీలు రాయల శాంతయ్య, పితాని సత్యనారాయణ, జేబీ మోహన్, సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# పెనుగాలులు, భారీ వర్షంతో చీకటిమామిడి అల్లకల్లోలం

# కూలిన ఇళ్లు, నేలమట్టమైన విద్యుత్ స్తంభాలు.. చీకట్లో గ్రామం

**మునుగోడు:, జూన్ -14 (వార్త సంధ్య):** మునుగోడు మండలం చీకటిమామిడి గ్రామంలో శనివారం సాయంత్రం కురిసిన భారీ వర్షం, ఈదురుగాలులు గ్రామాన్ని అతలాకుతలం చేశాయి. ప్రకృతి బీభత్సానికి గ్రామానికి చెందిన మొగుదల లింగమ్మ, మరియు,కోనురెడ్డి గణేష్‌ల నివాస గృహాలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. బలమైన గాలుల ధాటికి ఇంటి రేకులు పూర్తిగా ఎగిరిపోగా, గోడలు పాక్షికంగా కూలిపోయి ఇళ్లు నివాసయోగ్యం కాకుండా మారాయి. ఇంట్లోని సామగ్రి వర్షపు నీటిలో తడిసి భారీ నష్టం వాటిల్లింది. అకస్మాత్తుగా సంభవించిన ఈ ఘటనతో కుటుంబ సభ్యులు ప్రాణభయంతో ఇళ్ల నుంచి బయటకు పరుగులు తీయాల్సి వచ్చింది. ఇప్పటికే ఆర్థిక ఇబ్బందులతో జీవనం సాగిస్తున్న తమలాంటి పేద కుటుంబా లకు ఈ విపత్తు కోలుకోలేని దెబ్బగా మారిందని బాధితులు కన్నీటి పర్యంతమయ్యారు.మరోవైపు గ్రామంలో విద్యుత్ వ్యవస్థ పూర్తిగా దెబ్బతింది. భారీ ఈదురుగాలుల ధాటికి పలుచోట్ల విద్యుత్ స్తంభాలు నేలకూలిపోయాయి. కొన్ని ప్రాంతాల్లో ట్రాన్స్‌ఫార్మర్లు దెబ్బతినడంతో విద్యుత్ సరఫరా పూర్తిగా నిలిచి పోయింది. దీంతో గ్రామమంతా అంధకారంలో మునిగి పోయింది. రాత్రి వేళల్లో చిన్నపిల్లలు, వృద్ధులు తీవ్ర ఇబ్బందులు ఎదు ర్కొంటున్నారు. విద్యుత్ లేక తాగునీటి సరఫరా, నిత్యావసర పనులు కూడా స్తంభించిపోయాయని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం



చేస్తున్నారు.ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షాలకు గ్రామ పరిసర ప్రాంతాల్లోని వాగులు, వంకలు పొంగిపొర్లుతున్నాయి. దీంతో గ్రామానికి వెళ్లే రహదారులపై నీరు చేరి రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. ప్రజలు అత్యవసర పనుల కోసం కూడా బయటకు వెళ్లలేని పరిస్థితి నెలకొంది.ప్రకృతి బీభత్సంతో గ్రామం తీవ్రంగా నష్టపోయినప్పటికీ సంబంధిత అధికారులు ఇప్పటివరకు గ్రామాన్ని సందర్శించకపోవడం పట్ల స్థానికులు ఆగ్రహం వ్యక్తం



చేస్తున్నారు. వెంటనే రెవెన్యూ, విద్యుత్ శాఖ అధికారులు గ్రామంలో పర్యటించి నష్టాన్ని అంచనా వేసి బాధిత కుటుంబాలకు తక్షణ ఆర్థిక సహాయం అందించాలని, కూలిపోయిన విద్యుత్ స్తంభాలను మార్చి విద్యుత్ సరఫరాను పునరుద్ధరించాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.ప్రభుత్వం వెంటనే స్పందించి బాధిత కుటుంబాలను ఆదుకోవాలని, చీకటిమామిడి గ్రామాన్ని సాధారణ పరిస్థితులకు తీసుకురావాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

# మైనర్ బాలికపై దారుణం..

# ఎందుకీ రాజకీయ మౌనం..?




### ఖమ్మం ఘటనపై మౌనం వెనుక మర్మమేంటి..?
### వారం రోజులు దాటినా చర్యలపై స్పష్టత లేదు..
### ఉమ్మడి జిల్లాలో ముగ్గురు మంత్రులు ఉన్నా స్పందన కరువు..
### ప్రధాన రాజకీయ పార్టీల మౌనం వెనుక కారణాలేంటి..?
### ప్రజల్లో పెరుగుతున్న అనుమానాలు..
### బాధిత కుటుంబానికి న్యాయం ఎప్పుడు..?

**భద్రాద్రి జిల్లా బ్యూరో, జూన్ 14 (వార్త సంధ్య):** ఖమ్మం నగరంలోని రాపర్తి నగర్‌లో 12 ఏళ్ల మైనర్ బాలికపై జరిగిన లైంగిక దాడి, హత్యాయత్నం ఘటన రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర సంచలనం సృష్టించిన విషయం తెలిసిందే. అమాయక బాలికపై జరిగిన ఈ దారుణ ఘటన పట్ల ప్రజల్లో తీవ్ర ఆగ్రహం వ్యక్తమవుతున్నప్పటికీ, ఘటన జరిగి వారం రోజులు దాటుతున్నా రాజకీయ నాయకుల నుంచి ఆశించిన స్థాయిలో స్పందన కనిపించకపోవడం ఇప్పుడు పెద్ద చర్చకు దారితీస్తోంది. ఒక చిన్నారి జీవితాన్ని చిదిమేసిన ఈ ఘటనపై ప్రజాసంఘాలు, మహిళా సంఘాలు, విద్యార్థి సంఘాలు, సామాజిక కార్యకర్తలు నిరసనలు వ్యక్తం చేస్తుంటే, ప్రజాప్రతినిధులు మాత్రం మౌనం పాటించడం అనేక ప్రశ్నలకు తావిస్తోంది. సాధారణంగా ఇలాంటి ఘటనలు వెలుగులోకి వచ్చినప్పుడు రాజకీయ పార్టీలు పోటీ పడి స్పందిస్తాయి. బాధిత కుటుంబాలను పరామర్శిస్తాయి. నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాలను డిమాండ్ చేస్తాయి.

కానీ ఈ కేసులో మాత్రం పరిస్థితి పూర్తిగా భిన్నంగా కనిపిస్తోందని ప్రజలు అభిప్రాయపడుతున్నారు. ఘటన జరిగిన రోజు నుంచి సోషల్ మీడియాలో, ప్రజా వేదికలపై, పలు సంఘాల కార్యక్రమాల్లో ఈ అంశం ప్రధాన చర్చగా మారింది. అయితే రాజకీయ నాయకుల నుంచి మాత్రం పెద్దగా స్పందన కనిపించకపోవడం ఆశ్చర్యానికి గురిచేస్తోంది. ముఖ్యంగా ఉమ్మడి ఖమ్మం జిల్లాకు చెందిన ముగ్గురు మంత్రులు ఉన్నప్పటికీ ఈ ఘటనపై ఇప్పటివరకు బహిరంగంగా స్పందించకపోవడం, బాధిత కుటుంబాన్ని పరామర్శించారన్న సమాచారం లేకపోవడం, న్యాయం జరుగుతుందనే భరోసా ఇవ్వకపోవడం ప్రజల్లో అసంతృప్తిని పెంచుతోంది.మహిళా భద్రత, బాలల సంక్షేమం, సామాజిక న్యాయం, మహిళా సాధికారత వంటి అంశాలపై తరచూ ప్రసంగాలు చేసే నాయకులు ఈ విషయంలో ఎందుకు మౌనం పాటిస్తున్నారనే ప్రశ్న ఇప్పుడు జిల్లాలో వినిపిస్తోంది. అధికార పార్టీ నాయకులు మాత్రమే కాదు, ప్రధాన ప్రతిపక్ష పార్టీలు కూడా పెద్దగా స్పందించకపోవడం మరింత చర్చనీయాంశంగా మారింది.

### ఒక చిన్నారి విషాద గాథ..

ఈ ఘటన కేవలం పోలీసు కేసు మాత్రమే కాదు. ఒక కుటుంబాన్ని శాశ్వతంగా మానసిక వేదనలోకి నెట్టేసిన విషాదం. పన్నెండేళ్ల చిన్నారి... వేసవి సెలవులు వచ్చాయని ఆనందంగా తాతయ్య ఇంటికి వచ్చింది. ఆమెకు అది సెలవుల సంబరం. కొత్త స్నేహాలు. ఆటలు. నవ్వులు. జ్ఞాపకాలతో నిండిన రోజులు. కానీ ఆమె జీవితాన్ని చీకటిలోకి నెట్టే ప్రమాదం దగ్గరలోనే పొంచి ఉందని ఆ చిన్నారికి తెలియదు.లోకం గురించి పూర్తిగా తెలియని వయసు. మంచి చెడు అర్థం కాని అమాయకత్వం. ఆ అమాయకత్వాన్నే లక్ష్యంగా చేసుకున్న ఒక వ్యక్తి ఆమె జీవితాన్ని నాశనం చేశాడని ఆరోపణలు ఉన్నాయి. ఆడుకోవాల్సిన చేతులు ఇప్పుడు ఆసుపత్రి మంచంపై కదలలేని స్థితిలో ఉన్నాయి. పుస్తకాలు పట్టాల్సిన వేళ్లకు వైద్య పరికరాలు అమర్చబడ్డాయి. స్కూల్‌కు వెళ్లాల్సిన రోజుల్లో ఐసీయూలో ప్రాణాలతో పోరాడాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఒకప్పుడు ఆటపాటలతో కళకళలాడిన ఆ చిన్నారి జీవితం ఇప్పుడు ఆసుపత్రి గదికే పరిమితమైంది. తనకు ఏం జరిగిందో పూర్తిగా అర్థం కాని స్థితిలో చికిత్స పొందుతోంది. మరోవైపు ఆ కుటుంబం మాత్రం ప్రతి క్షణం నరకయాతన అనుభవిస్తోంది.

### ఆసుపత్రి బయట తల్లిదండ్రుల ఆవేదన

ఒకవైపు చిన్నారి ప్రాణాలతో పోరాడుతుంటే, మరోవైపు తల్లిదండ్రులు మానసికంగా కుంగిపోతున్నారు. ఐసీయూ బయట ప్రతి క్షణం వారికి ఒక యుగంలా మారింది. డాక్టర్ బయటకు వచ్చిన ప్రతిసారి గుండెల్లో గుబులు. ఫోన్ మోగినా భయం. ఆసుపత్రి సిబ్బంది పిలిచినా ఆందోళన. "మా బిడ్డ మళ్లీ మామూలుగా నడుస్తుందా..? మళ్లీ స్కూల్‌కి వెళ్తుందా..? మళ్లీ నవ్వుతుందా..?" అనే ప్రశ్నలతో ఆ కుటుంబం ప్రతి రోజూ కన్నీరు మున్నీరవుతోంది. ఈ ఘటనలో విరిగింది కేవలం చిన్నారి ఎముకలు మాత్రమే కాదు. ఒక కుటుంబం కలలు కూడా.

### ప్రజల్లో ఎందుకీ అనుమానాలు..?


పోలీసులు నిందితుడిని అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం వచ్చినప్పటికీ, కేసు దర్యాప్తు పురోగతిపై స్పష్టమైన సమాచారం ప్రజలకు అందడం లేదనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.

### కేసు ఏ దశలో ఉంది..?

దర్యాప్తు ఎంతవరకు వచ్చింది..?
ఫాస్ట్ ట్రాక్ విచారణకు చర్యలు తీసుకుంటున్నారా..?
బాధిత కుటుంబానికి ప్రభుత్వం ఎలాంటి సహాయం అందిస్తోంది..?

### అనే ప్రశ్నలకు ప్రజలు సమాధానాలు కోరుతున్నారు.

ఇదే సమయంలో నిందితుడికి ఏమైనా రాజకీయ అండ ఉందా..? ప్రభావశీలుల జోక్యం ఉందా..? కేసుపై ఒత్తిళ్లు పనిచేస్తున్నాయా..? అనే చర్చలు కూడా ప్రజల్లో వినిపిస్తున్నాయి. అయితే ఈ ఆరోపణలకు ఇప్పటివరకు ఎలాంటి అధికారిక ఆధారాలు బయటకు రాలేదు. అయినప్పటికీ రాజకీయ నాయకుల మౌనం కారణంగా ప్రజల్లో అనుమానాలు మాత్రం పెరుగుతున్నాయి.




### రాష్ట్రవ్యాప్తంగా ఆగ్రహ జ్వాలలు

ఈ ఘటనపై కేవలం ఉమ్మడి ఖమ్మం జిల్లాలోనే కాకుండా రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర ఆవేదన వ్యక్తమవుతోంది. మహిళా సంఘాలు, విద్యార్థి సంఘాలు, సామాజిక సంస్థలు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు నిందితుడిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. ప్రస్తుతం హైదరాబాద్‌లోని నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధిత బాలికను పలువురు రాజకీయ, సామాజిక నాయకులు పరామర్శిస్తూ కుటుంబ సభ్యులకు ధైర్యం చెబుతున్నారు. బాధితురాలికి మెరుగైన వైద్యం అందించడంతో పాటు కేసు విచారణను వేగవంతం చేయాలని కోరుతున్నారు. అయితే ఈ ఘటనపై సమాజంలోని అన్ని వర్గాల నుంచి ఒకే స్థాయిలో స్పందన కనిపించడం లేదనే అభిప్రాయాలు కూడా వ్యక్తమవుతున్నాయి. మతాలు, కులాలు, రాజకీయాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ ఈ ఘటనను ఖండించి బాధితురాలికి అండగా నిలవాలని సామాజిక వర్గాలు కోరుతున్నాయి. "నేరానికి మతం ఉండదు... బాధితురాలికి న్యాయం చేయాలనే విషయంలో అందరూ ఒక్కటిగా నిలవాలి" అనే అభిప్రాయం ప్రజల్లో వ్యక్తమవుతోంది.

### జిల్లావ్యాప్తంగా నిరసనలు

ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా పలు మహిళా సంఘాలు, విద్యార్థి సంఘాలు, ప్రజాసంఘాలు నిరసనలు నిర్వహిస్తున్నాయి. బాధిత బాలికకు న్యాయం చేయాలని, నిందితుడిపై కఠిన చర్యలు తీసు కోవాలని డిమాండ్ చేస్తున్నాయి. చిన్నారులపై జరుగుతున్న నేరాలను అరికట్టడంలో ప్రభుత్వం మరింత కఠినంగా వ్యవ హరించాలని ప్రజలు కోరుతున్నారు. బాధిత కుటుంబానికి పూర్తి స్థాయి వైద్య, ఆర్థిక సహాయం అందించాలని కూడా డిమాండ్ చేస్తున్నారు.

### సమాధానం చెప్పాల్సిన సమయం వచ్చిందా..? :

ఒక మైనర్ బాలికపై ఇంత ఘోర ఘటన జరిగితే ప్రజాప్రతినిధులు స్పందించకపోవడం సరైనదేనా.. బాధిత కుటుంబాన్ని పరామర్శించడానికి కూడా నాయకులు ముందుకు రాకపోవడానికి కారణమేంటి..? మహిళల భద్రత గురించి మాట్లాడే నాయకులు ఈ ఘటనపై ఎందుకు మౌనం పాటిస్తున్నారు..? ప్రజల మనసుల్లో మెదులుతున్న ఈ ప్రశ్నలకు సమాధానం చెప్పాల్సిన సమయం వచ్చిందని సామాజిక వర్గాలు అభిప్రాయపడుతున్నాయి. ఎందుకంటే ఇది కేవలం ఒక క్రైమ్ న్యూస్ కాదు... ఒక చిన్నారి బాల్యం గురించి... ఒక కుటుంబం జీవితాంతం మోసే బాధ గురించి... సమాజం మనస్సాక్షిని ప్రశ్నిస్తున్న ఘటన... ప్రజలు ఇప్పుడు ఎదురుచూస్తోంది ఒక్కటే...

**"ఆ చిన్నారికి న్యాయం ఎప్పుడు..?"**

# అంబేద్కర్ సెంటర్ రోడ్డు దుస్థితి..

### ప్రజల అవస్థలు పట్టించుకునే వారెవరు?
### గుంతల రహదారితో నిత్యం అవస్థలు పడుతున్న ప్రజలు
### వర్షాకాలంలో మరింత ప్రమాదకరంగా మారనున్న పరిస్థితి
### అత్యవసర సేవలకు సైతం అడ్డంకిగా మారిన రోడ్డు
### శాశ్వత పరిష్కారం కోరుతున్న స్థానికులు

**భద్రాద్రి జిల్లా బ్యూరో, జూన్ 14 (వార్త సంధ్య) :** న్యూ పాల్వంచ అంబేద్కర్ సెంటర్‌లోని ప్రధాన రహదారి దుస్థితి స్థానిక ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తోంది. ప్రజల రాకపోకలకు అత్యంత కీలకంగా ఉన్న ఈ రహదారి ప్రస్తుతం భారీ గుంతలతో నిండి ప్రమాదాలకు నిలయంగా మారింది. రోజూ వందలాది మంది విద్యార్థులు, ఉద్యోగులు, వ్యాపారులు, వాహనదారులు ఈ మార్గంలో ప్రయాణిస్తున్నప్పటికీ రహదారి పరిస్థితి మాత్రం రోజురోజుకు మరింత అధ్వాన్నంగా మారుతోంది. రోడ్డు మొత్తం గుంతల మయంగా మారడంతో ద్విచక్ర వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గుంతలను తప్పించుకునే క్రమంలో పలుమార్లు



ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయని స్థానికులు చెబుతున్నారు. ఆటోలు, కార్లు, సరుకు రవాణా వాహనాలు సైతం నెమ్మదిగా ప్రయాణించాల్సిన పరిస్థితి ఏర్పడింది. రోడ్డు దెబ్బతినడంతో వాహనాల మరమ్మతుల ఖర్చులు కూడా పెరుగుతున్నాయని వాహన యజమానులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వర్షాకాలం ప్రారంభం కావడంతో పరిస్థితి మరింత ఆందోళనకరంగా మారింది. గుంతల్లో వర్షపు నీరు నిల్వ ఉండటంతో వాటి లోతు అంచనా వేయడం కష్టంగా మారుతోంది. దీంతో రాత్రి వేళల్లో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోననే భయంతో ప్రజలు ఈ రహదారిపై ప్రయాణిస్తున్నారు. ముఖ్యంగా వృద్ధులు, మహిళలు, పాఠశాల విద్యార్థులు అత్యంత ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అత్యవసర సమయాల్లో అంబులెన్స్‌లు, అగ్నిమాపక వాహనాలు వంటి సేవలకు కూడా ఈ రహదారి అడ్డంకిగా మారుతోందని స్థానికులు చెబుతున్నారు. ప్రజలకు ప్రాణాధారంగా ఉండాల్సిన రహదారి ప్రస్తుతం ప్రమాదాలకు కారణమవుతుండటం పట్ల ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. స్థానికుల కథనం ప్రకారం, రహదారి సమస్యపై పలుమార్లు సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఆశించిన స్థాయిలో స్పందన కనిపించడం లేదని ఆరోపిస్తున్నారు. తాత్కాలిక మరమ్మతులతో కాలం గడపకుండా శాశ్వత పరిష్కారం చూపించాలని డిమాండ్ చేస్తున్నారు. ప్రజలు నిత్యం ఉపయోగించే ప్రధాన రహదారుల నిర్వహణపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని కోరుతున్నారు. అభివృద్ధి పనుల గురించి గొప్పలు చెప్పుకోవడం కంటే ప్రజలకు నేరుగా ఉపయోగపడే మౌలిక వసతుల కల్పనపై దృష్టి పెట్టాలని స్థానికులు సూచిస్తున్నారు. న్యూ పాల్వంచ అంబేద్కర్ సెంటర్ రహదారి సమస్యను వెంటనే పరిష్కరించి ప్రజలకు సురక్షితమైన ప్రయాణ సౌకర్యం కల్పించాలని కార్పొరేటర్, మేయర్, మున్సిపల్ కమిషనర్, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ను కోరుతున్నారు.

# తప్పించుకునేందుకు వేగంగా దూసుకెళ్తున్నారు

**ప్రాణాలు కోల్పోతున్నారు**

పశ్చిమ గోదావరి జిల్లాలో యువతకు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించిన పోలీసులు - ప్రమాదాలకు ఎక్కువగా గురయ్యే వారిలో మైనర్లే ఎక్కువని వెల్లడి - పట్టుబడితే జరిమానా, కారాగార శిక్ష తప్పదని హెచ్చరికఇంటి పరిసరాల్లో బైక్ కనిపిస్తే చాలు అలా వెళ్లొద్దాం అంటూ మైనర్లు ఉత్సాహం చూపుతున్నారు. మరోవైపు వారికి వాహనాలు నడిపే వయసు రాకపోయినా, లైసెన్సు లేదని తెలిసినా, కేవలం నలుగురిలో గుర్తింపు కోసమే తల్లిదండ్రులు కొనిచ్చే ఖరీదైన వాహనాలపై మితిమీరిన వేగంతో మరికొందరు దూసుకెళ్తున్నారు. ఈ విధంగా బైక్?లపై చక్కర్లు కొడుతున్న మైనర్లకు ట్రాఫిక్ నిబంధనలేమీ తెలీకపోవడం సర్వత్రా ఆందోళనను కలిగిస్తుంది. ప్రమాద సమయంలో వాహన వేగాన్ని నియంత్రించడమూ వారికి తెలియదు. దాంతో జరిగే ప్రమాదాల్లో మైనర్ల సంఖ్య రోజు రోజుకూ పెరుగుతోంది. పశ్చిమ గోదావరి జిల్లా వ్యాప్తంగా హెల్మెట్ ధరించకపోయినా, లైసెన్సు లేకపోయినా జరిమానాలను పోలీసు అధికారులు విధిస్తున్నారు. అయితే ఈ సమాచారం మైనర్లకు తెలియగానే తప్పించుకునే యత్నంలో అడ్డదారుల్లో వేగంగా దూసుకెళ్తున్నారు. ఒక్కోసారి కిందపడి ప్రాణాలు పోగొట్టుకుంటుండగా, కొన్ని ప్రమాదాల్లో ఇతరుల ప్రాణాల పైకి తెస్తుండటం ఎంతో భయాందోళనలను కలిగిస్తుంది. దీన్ని దృష్టిలో ఉంచుకుని విద్యాసంస్థలు, కూడళ్లలో ట్రాఫిక్ నిబంధనలపై ఎస్పీ అద్నాన్ నయిం అస్మి పర్యవేక్షణలో పోలీసులు అవగాహన కల్పించారు. మైనర్లు పట్టుబడితే జరిమానా,




కారాగార శిక్ష తప్పదని హెచ్చరించారు. తల్లిదండ్రులు, లేదా సంరక్షకుడికి మూడేళ్ల జైలు శిక్ష, రూ.25 వేలు జరిమానా విధిస్తారని వివరించారు. వీటన్నింటితో పాటుగా కొన్నేళ్లపాటు డ్రైవింగ్ లైసెన్సును సైతం రద్దు చేస్తారు. ఈ ఏడాది జనవరి నుంచి ఇప్పటి వరకు 224కు పైగా వాహనాలు సీజ్ చేశారు. డ్రైవింగ్ చేస్తూ పట్టుబడిన మైనర్లతో పాటు వారి తల్లిదండ్రులను పిలిచి కౌన్సెలింగ్ ఇచ్చారు. 427 మందికి రూ.8.12 లక్షలు జరిమానా విధించారు. ట్రాఫిక్ నిబంధనలపై పోలీసుల అవగాహనట్రాఫిక్ నిబంధనలపై పోలీసుల అవగాహన మైనర్ల విన్యాసాలివి!: కళ్లకు ఆకర్షణీయంగా వాహనం కనిపించాలనే ఉద్దేశంతో వాటి రూపురేఖలను మార్చడంతో పాటు నంబరు ప్లేటను సైతం బాలురు తీసేస్తున్నారు. హెల్మెట్ లేకుండా విద్యాసంస్థలు, జన రద్దీ ప్రాంతాల్లో ఒకే బండిమీద ఇద్దరు ముగ్గురు హారన్‌లను మోగిస్తూ వేగంగా దూసుకుపోతున్నారు. ఒకవేళ ఏదైనా వాహనం అడ్డొచ్చినా, ఎదురుగా వెళ్తున్న వాహనాన్ని దాటి వెళ్లే క్రమంలో మలుపుల్లో అదుపు తప్పి ప్రమాదాలకు గురవుతున్నారు. ముఖ్యంగా భీమవరం పట్టణంలో ఇద్దరు బాలలు ద్విచక్ర వాహనంపై వెళ్తూ రోడ్డు ప్రమాదానికి గురయ్యారు. ఈ ప్రమాదంలో ఇద్దరికీ తీవ్ర గాయాలు కావడంతో ఆసుపత్రిలో దాదాపు 20 రోజుల పాటు చికిత్సను పొందారు. నరసాపురం నుంచి ముత్యాలపల్లి వెళ్లే జాతీయ రహదారిపై వెళ్తుండగా ఆవు అడ్డుగా రావడంతో వేగాన్ని నియంత్రించలేక బాలుడు కిందపడటంతో తలకు గాయమై దురదృష్టవశాత్తు మృతి చెందాడు. గొల్లలకోడేరు రోడ్డులో ఇద్దరు మైనర్లు ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా ప్రమాదం జరిగింది. ఒకరు అక్కడికక్కడే మృతి చెందగా మరొకరికి తీవ్ర గాయాలయ్యాయి. ఈ వరుస ఘటనలన్నింటీనీ దృష్టిలో పెట్టుకుని జిల్లాలో పోలీసు అధికారులు మైనర్లకు ట్రాఫిక్ రూల్స్ పై అవగాహనను కల్పిస్తుండటం అభినందనీయం.

# శ్రీశైలంలో కట్ ఆఫ్ వాల్ నిర్మాణమే ఉత్తమమంటున్న నిపుణులు

**నివేదిక వచ్చిన తర్వాత చర్యలు**

శ్రీశైలం డ్యాంలో కట్ ఆఫ్ వాల్ నిర్మాణమే ఉత్తమం అంటున్న నిపుణులు - కాంక్రీటుతో నింపితే ఫలితం శూన్యమని వెల్లడి - స్వతంత్ర నిపుణుల నివేదిక వచ్చిన తర్వాత తీసుకోనున్న చర్యలురెండు తెలుగు రాష్ట్రాలకు జీవధారగా పిలుచుకునే శ్రీశైలం ప్రాజెక్టు భద్రతపై కూటమి ప్రభుత్వం దృష్టి సారించింది. ప్లంజ్‌పూల్ స్పిల్‌వే వైపు విస్తరించకుండా కట్ ఆఫ్ వాల్ నిర్మాణమే ఉత్తమమని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. ఈ డ్యాంలో ప్రధానంగా అన్ని రకాల భద్రతా అంశాలపై కేంద్ర డ్యాం భద్రతా అథారిటీ, కేంద్ర జలసంఘం సూచనల మేరకు ఏర్పాటైన స్వతంత్ర నిపుణుల బృందం ప్రస్తుతం అధ్యయనం చేస్తోంది. ఇంటర్నేషనల్ కమిషన్ ఆఫ్ లార్జ్ డ్యామ్స్ డైరెక్టర్, ఛైర్మన్ డి.కె.శర్మ ఈ బృందంలో విధులను నిర్వర్తిస్తున్నారు. ఈ ప్యానెల్ ఏప్రిల్‌లో 2 రోజులు ప్రాజెక్టును పూర్తిస్థాయిలో పరిశీలించింది. నివేదిక వస్తే దాని ఆధారంగా చర్యలు తీసుకుంటామని జలవనరులశాఖ అధికారులు ఈ సందర్భంగా తెలిపారు. శ్రీశైలం ప్రాజెక్టులో ఎప్పటి నుంచో ప్లంజ్‌పూల్ (పెద్ద గొయ్యి) అంశం చర్చనీయాంశమవుతోంది. ప్రాజెక్టుకు ప్లంజ్‌పూల్ సమస్య కాదని, అది స్పిల్‌వే వైపు విస్తరించడమే అసలు సమస్య అని నిపుణులు తేగ్గేసి చెప్పారు. నివేదిక ఆధారంగా చర్యలు: శ్రీశైలం డ్యాం నుంచి విడుదలయ్యే నీటి ప్రవాహ ఒత్తిడికి స్పిల్‌వే ముందు ప్లంజ్‌పూల్ అనేది ఏర్పడింది. 2018వ సంవత్సరంలో, 2025వ సంవత్సరంలో బేథమెట్రిక్ సర్వేలను చేశారు. అప్పట్లో 270 మీటర్ల వెడల్పు, 400 మీటర్ల పొడవు, 38 మీటర్ల లోతున్న ప్లంజ్‌పూల్ 2025 సర్వేలో 290మీ ఐ 450మీఐ38 మీటర్లుగా నిర్ణయించారు. ప్లంజ్‌పూల్ స్పిల్‌వే వైపు విస్తరిస్తున్నప్పటికీ లోతు మాత్రం గత 7 సంవత్సరాల కాలంలో ఏమీ మారకపోవడం గమనార్హం. స్పిల్‌వే ఫౌండేషన్ కన్నా అదనంగా 12 మీటర్ల లోతు ఉంది. అంతేకాకుండా గతంలోనే ప్లంజ్‌పూల్ సమస్య పరిష్కారానికి స్టీల్ సిలిండర్లను ఏర్పాటు చేశారు. వాటికి ఇంకా 16.5 మీటర్ల దూరంలో ప్లంజ్‌పూల్ ఉందని ఇటీవల చేపట్టిన తాజా అధ్యయనాల్లో రుజువైంది. దీని వల్ల తక్షణమే స్పిల్‌వేకు వచ్చే ప్రమాదం లేదని అధికారులు ఈ సందర్భంగా పేర్కొంటున్నారు. ఇక ఏప్రాన్ రక్షణకు గతంలో 62 స్టీల్ సిలిండర్లు కాంక్రీట్‌తో నింపి ఏర్పాటు చేశారు. దీనికి సంబంధించి తాజా అధ్యయనంలో వాటిలో



42 పూర్తిగా, 14 పాక్షికంగా ధ్వంసం కావడం గమనార్హం. కాంక్రీటు నింపినా ఫలితం శూన్యమని వెల్లడి: అందుకుగాను శ్రీశైలం డ్యాంలోని ప్లంజ్‌పూల్‌ను పూడ్చివేయడంతో సమస్య పరిష్కారం కాదని నిపుణులు తేల్చారు. 2005వ సంవత్సరంలో ఓసారి పూడ్చితే అందులో పోసిన కాంక్రీటు ఏమైందో కూడా తెలియలేదని వివరిస్తున్నారు. అందుకే ప్రస్తుతం స్టీల్ సిలిండర్ల స్థానంలోనే కట్ ఆఫ్ వాల్ నిర్మాణంపై చర్చలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. గతంలో కేంద్ర డ్యాం భద్రతా నిపుణుల కమిటీ, జలసంఘం విశ్రాంత ఛైర్మన్ పాండ్యా గోడ నిర్మాణాన్నే ప్రతిపాదించడం విశేషం. దీనికి సంబంధించి తాజాగా ఇంటర్నేషనల్ కమిషన్ ఆన్ లార్జ్ డామ్స్ (ఐసీవోఎల్‌డీ) ఛైర్మన్, డ్యామ్ నిపుణుడు డి.కె.శర్మ సైతం ఇదే అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ఇక స్పిల్‌వేకు, ప్లంజ్‌పూల్‌కు మధ్య సుమారు దాదాపు 110 అడుగుల ఎత్తు వరకు గోడను నిర్మించాలని అధికారులు యోచిస్తున్నారు. అదే విధంగా 3 మీటర్ల వెడల్పుతో తవ్వి అందులో బెంటనైట్ అనే ద్రావణాన్ని నింపుతూ నిర్మించాలని నిపుణులు భావిస్తున్నారు. స్పిల్‌వేకు సమాంతరంగా నది గర్భంలో దిగువ రాతిలో 3 మీటర్ల మేర తవ్వడం ఎంతవరకు సాధ్యమని దానిపై సమాలోచనలు చేస్తున్నారు. ముఖ్యంగా ఈ అంశంపై అధికారులు పోలవరంలో డయాఫ్రం వాల్ నిర్మించిన బావర్ కంపెనీ ప్రతినిధులతోనూ సమగ్రంగా చర్చించారు. స్వతంత్ర నిపుణుల బృంద నివేదిక వచ్చిన తర్వాత ఆ మేరకు తగిన చర్యలను చేపడతామని అధికారులు తెలియజేశారు.

# ముందుచూపు, ప్రణాళిక లేక వరదతో ఇబ్బందులు పడుతున్న ప్రజలు

**ఆక్రమణలకు గురువుతున్న కాలువలు**

**పేరుకుపోతున్న పూడికలతో సమస్య తీవ్రం**

**వేసవిలో అధికారుల ఉదాసీనత**

**వర్షాలు ప్రారంభమయ్యాక అధికారుల హైరానా**

విజయవాడ, గుంటూరు వంటి చోట్ల తప్పని కష్టాలు చినుకు పడితే చాలు పట్టణాలు, నగరాల్లో వణుకే కొద్దిపాటి వర్షాలకే ముంపు నీరు ముంచెత్తుతోంది. ముంపు భయం ప్రజలను తీవ్ర భయాందోళకు గురిచేస్తోంది. కాలువల ఆక్రమణలు, పేరుకుపోతున్న పూడికలు సమస్యగా మారాయి. ప్రతి వేసవిలోనూ ఉదాసీనంగా ఉండే అధికారులు వర్షాలు ప్రారంభమయ్యాక హైరానా చెందడం రివాజుగా మారింది. ముందు చూపు, ప్రణాళిక లేకపోవడమే సమస్యను మరింత తీవ్రం చేస్తుందని ప్రజలు నిట్టూరుస్తున్నారు. వర్షాకాలం మొదలైనా రాష్ట్రంలో పలు నగరపాలక సంస్థల్లో వరదనీటి సమస్య పరిష్కార చర్యలు అంతంతమాత్రంగానే ఉన్నాయి. వర్షపు నీరు రోడ్లపై నిలిచిపోవడానికి వీల్లేదన్న ప్రభుత్వ ఆదేశాలు అనేకచోట్ల పూర్తిస్థాయిలో అమలుకు నోచుకోవడం లేదు. కాలువల ఆక్రమణలు, పూడిక తొలగించకపోవడం, ఏటా పెరుగుతున్న వరదనీటి ఉధృతి మేరకు కాలువలు విస్తరించకపోవడంతో పలు నగరాలు ఏటా ముంపు సమస్య ఎదుర్కొంటున్నాయి. ప్రధానంగా విజయవాడ, గుంటూరు, నెల్లూరు, ఒంగోలు, కర్నూలు, కాకినాడ నగరాల్లో ఈ సమస్య ఎక్కువగా ఉంది. రోడ్లపై, లోతట్టు ప్రాంత కాలనీల్లో రోజుల కొద్దీ వర్షపు నీరు నిలిచిపోవడంతో ప్రజలు తీవ్ర అసౌకర్యానికి గురవుతు న్నారు. చిన్నవర్షానికే ముంపు బారిన: విజయవాడలో అసంపూర్తిగా నిలిచిపోయిన వరద నీటి కాలువల నిర్మాణ పనుల కారణంగా వర్షపునీరు రోడ్లపైనే నిలిచిపోయి ప్రజలు, వాహన చోదకులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. రెండు రోజుల క్రితం కురిసిన వానే ఇందుకు నిదర్శనంగా చెప్పవచ్చు. 2017లో టీడీపీ ప్రభుత్వ హయాంలో 440 కిలోమీటర్ల పొడవైన వర్షపు నీటికాలువల పనులు రూ.461 కోట్లతో ప్రారంభించారు. 250 కిలోమీటర్ల మేర పనులు




రూ.172 కోట్లతో పూర్తయ్యాక ప్రభుత్వం మారడంతో మిగిలినవి నిలిచిపోయాయి. ఆ తరువాత వచ్చిన వైఎస్సార్సీపీ ప్రభుత్వం వాటిని పూర్తి చేయకుండా పక్కన పెట్టింది. పెండింగ్‌లోని 190 కిలో మీటర్ల మేర కాలువల పనుల నిర్మాణం పూర్తికి సవరించిన రూ.280 కోట్ల అంచనాలను ప్రభుత్వం ఆమోదించాలి. సీఆర్‌డీఏ నిధులతో పెండింగ్ పనులు పూర్తి చేయించాలన్న ప్రతిపాదననైనా పరిశీలిస్తే సమస్య పరిష్కారమయ్యే అవకాశం ఉంది. ప్రస్తుతం చిన్నవర్షానికే విజయవాడ వాసులు ముంపు బారిన పడుతున్నారు. ఇళ్లల్లోకి చేరుతున్న నీరు: విజయవాడ నగరం మాత్రమే కాదు. రాష్ట్రంలోని కొన్ని ప్రధాన నగరాల్లోనూ వరదనీటి ముంపు సమస్య వేధిస్తోంది. కర్నూలులో భారీవర్షాలకు తుంగభద్ర, హంద్రీ నదులు, చక్కెర, సుద్దవాగుల నుంచి వరదనీరు సమీప కాలనీల్లోకి వచ్చి పడుతోంది. బుధవారంపేట, రోజా దర్గా, డాక్టర్స్ కాలనీ, శ్రీరామ్‌నగర్, గణేశ్‌నగర్ తదితర ప్రాంతాల ప్రజలకు వర్షాకాలం వచ్చిందంటే వణుకు పుడుతోంది. ఇళ్లల్లోకి సైతం నీరొచ్చి చేరుతోంది. తుంగభద్ర, హంద్రీ నదులు, చక్కెర, సుద్దవాగులకు రక్షణ గోడలు నిర్మించడం ద్వారా వరద నీటి సమస్యకు పరిష్కారం లభించనుంది. ఇందుకు 244.70 కోట్లు అవసరమని 15 ఏళ్ల క్రితమే ప్రతిపాదనలు తయారైనా ఆచరణకు నోచుకోలేదు. తుంగభద్ర, హంద్రీ నదుల సంగమ ప్రాంతం నుంచి రైల్వే బ్రిడ్జి వరకు 75.93 కోట్లతో రక్షణ గోడ ఏర్పాటు చేసినా కొంత పరిష్కారం లభించనుంది. అనుబంధ కాలువలు అక్రమణలకు గురై: నెల్లూరు నగరవ్యాప్తంగా ఉన్న 14 పంట కాలువలు ఒకప్పుడు 40 నుంచి 60 అడుగుల వెడల్పుతో ఉండేవి. అక్రమణలతో సగానికి కుదించుకుపోయాయి. వర్షపు నీరు రోడ్లపైకి వస్తోంది. చాలా ప్రాంతాలు ఏటా నీట మునుగుతున్నాయి. 18 కిలోమీటర్ల మేర వర్షపు నీటి కాలువలు, 40 అనుబంధ కాలువలు అక్రమణలకు గురైనట్లు ఇప్పటికే సర్వే చేసి గుర్తించారు. అక్రమణల తొలగింపు ప్రక్రియ ఎప్పటికప్పుడు ప్రారంభించి మళ్లీ నిలిపి వేస్తున్నారు. అనేక ప్రాంతాలను ముంచెత్తుతున్న వరద: గుంటూరులో పీకలవాగు, అంబేద్కర్ వాగుల్లో ప్రవాహం సరిగా ముందుకెళ్లకపోవడం పెద్ద సమస్యగా మారుతోంది. వాగుల్లో విపరీతంగా పూడికలు, ప్లాస్టిక్ వ్యర్థాలు పేరుకుపోతున్నాయి. ఆక్రమణలతోనూ వరదనీరు వెనక్కి వచ్చి కాలనీలను ముంచెత్తుతోంది. డ్రెయిన్ల నిర్మాణంలోనూ ప్రణాళిక లోపంతో ఇళ్లలోకి వర్షపు నీరు చేరుతోంది. కాకినాడ నగర పరిధిలో 3.5 కిలోమీటర్ల పొడవునా ఉన్న ఏలేరు కాలువలో నీటి ప్రవాహం పెరిగినపుడల్లా అనేక ప్రాంతాలను వరద ముంచెత్తుతోంది. కాకినాడ గ్రామీణంలోని తిమ్మాపురం నుంచి నగరం మీదుగా ఉప్పుటేరులో కలిసే గాడేరు మురుగు కాలువ పూడికతో నిండిపోవడం, ఆక్రమణలతో కుచించుకుపోవడంతోనూ వరదల వేళ పలు ప్రాంతాలు ముంపుబారిన పడుతున్నాయి. ఏలేరు కాలువ ఆధునికీకరణకు తగు చర్యలు తీసుకోవాలి. ఒంగోలులో కీలకమైన పోతురాజు కాలువ ఆక్రమణలతో వరదనీరు ఏటా నగరంలోని అనేక ప్రాంతాలను ముంచెత్తుతోంది. దుకాణాల ముందే నీళ్లు నిలిచిపోయి ఇబ్బందులు పడుతున్నామని పలువురు వాపోతున్నారు. ముంపు ఎదుర్కొంటున్న ప్రధాన నగరాలు, పట్టణాల్లో సమస్య పరిష్కారానికి రూ.9 వేల కోట్లతో ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేస్తుంది. మూడు దశల్లో చేపట్టనున్న కాలువల నిర్మాణ పనుల్లో సమస్య తీవ్రంగా ఉన్న ప్రాంతాలకు మొదటి ప్రాధాన్యమిస్తారు. వచ్చే మూడేళ్లలో పనులు పూర్తి చేసి వరద నీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపించడం లక్ష్యంగా పెట్టుకున్నారు. ఇవి పూర్తయితే తప్ప పట్టణాలు, నగరాలకు వరదనీటి కష్టాలు తీరే అవకాశం లేదు.

# అదుపుతప్పి లోయలోకి దూసుకెళ్లిన కారు

**కన్నవారి ముందే డాక్టర్, సాఫ్ట్ వేర్ ఉద్యోగి మృతి**

జనగామ జిల్లా రఘునాథపల్లి మండలం గోవర్ధనగిరి సమీపంలో ప్రమాదం - నలుగురికి తీవ్ర గాయలు - ఆస్పత్రికి తరలించిన స్థానిక పోలీసులు - కేసు నమోదు చేసుకుని దర్యాప్తుఎన్నో ఆశలతో ఆ తల్లిదండ్రులు తమ పిల్లలను పెంచి పెద్ద చేశారు. వారు ప్రయోజకులు కావాలని ఆశపడ్డారు. రేయింబవళ్లు కష్టపడి వారి చదువులకు డబ్బులు కట్టారు. కంటికి రెప్పల కాపాడుకుంటూ, పిల్లలే లోకంగా బతుకుతున్నారు. కానీ ఆ అమ్మానాన్నలను విధి వెక్కిరించింది. ఇన్నాళ్లు ప్రాణంగా ప్రేమించిన పిల్లల్నే వారి దగ్గర నుంచి దూరం చేసి కడుపుకోత మిగిల్చింది. ఎదిగొచ్చిన పిల్లలు కళ్లముందు లేరనే విషయం వారికి తీరని ఆవేదనను మిగిల్చింది. కన్నవారి కళ్లేదుటే మృత్యువాత : మంచి ఉద్యోగాలు చేస్తూ అమ్మానాన్నలకు చేదోడువాదోడుగా ఉంటున్న ఆ ఇద్దరి కాలమే కన్నేసింది. బంధువుల ఇంట్లో పెళ్లికి వెళ్లి తిరిగి వస్తుండగా జనగామ జిల్లా రఘునాథపల్లి మండలం గోవర్ధనగిరి సమీపంలో ప్రమాదానికి గురయ్యారు. వారు వెళ్తున్న కారు అదుపు తప్పి పల్లపు ప్రాంతంలోకి దూసుకెళ్లింది. ఈ దుర్ఘటనలో వారిద్దరూ కన్నవారి ముందే చనిపోగా మరో నలుగురికి తీవ్ర గాయలయ్యాయి. అప్పటివరకు సంతోషంగా ఉన్న ఆ తల్లిదండ్రులకు ఈ ఘటన కడుపుకోత మిగిల్చింది. బంధువుల పెళ్లి నుంచి తిరిగి వస్తుండగా : పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం హనుమకొండ జిల్లా నయీంనగర్?కు చెందిన మహ్మద్? రహముద్దీన్? అతని కుటుంబసభ్యులు, సమీప బంధువులు రెండు రోజుల కిందట పెళ్లికి వెళ్లారు. కర్ణాటక రాష్ట్రం కలబురిగిలోని బంధువుల ఇంట్లో జరిగే వివాహ వేడుకకు హాజరయ్యారు. పెళ్లి జరిగిన తర్వాత తిరుగు ప్రయాణమయ్యారు. రహముద్దీన్ కూతురు హబీబా హఫ్సా(27) కర్ణాటకలోనే దంత వైద్యురాలిగా పని చేస్తున్నారు. ఈ క్రమంలో కుటుంబసభ్యులతో కలిసి హబీబా కూడా కారులో ఇంటికి వస్తున్నారు. అంతవరకు అంతా ఉల్లాసంగా, ఉత్సాహంగా సాగింది. ప్రమాదంలో నుజ్జునజ్జయిన కారు : శుక్రవారం అర్ధరాత్రి దాటిన తర్వాత వారి కారు గోవర్ధనగిరి దర్గా సమీపానికి వచ్చింది.



అక్కడే ప్రమాదవశాత్తు కారు అదుపుతప్పి రోడ్డు పక్కన ఉన్న లోయలోకి దూసుకెళ్లింది. ఈ ఘటనలో కారు నుజ్జునుజ్జు అయిపోయింది. మహ్మద్ రహముద్దీన్ సమీప బంధువైన మహ్మద్ అసదుద్దీన్ (26) మృతి చెందారు. అలాగే రహముద్దీన్, అతని భార్య రేష్మా సుల్తానా, అసదుద్దీన్ తల్లి షాహిన్ బేగం, చెల్లెలు ఆయేషా సుల్తానాలకు తీవ్ర గాయాలయ్యాయి.

# మైనర్ బాలిక ఆత్మహత్య కలకలం

**వేధింపులను తట్టుకోలేక మృతిచెందిందని కుటుంబ సభ్యుల ఆరోపణ**

**షార్ట్ ఫిల్మ్స్?లో అవకాశాల కోసం ప్రయత్నం చేసిన మైనర్**

**బాలిక - కొందరి వేధింపులు, బెదిరింపులు తట్టుకోలేక పోలీసులకు ఫిర్యాదు**

**పోలీసుల నుంచి సరైన స్పందన లేక రెండు వారాల క్రితం ఆత్మహత్య**



సైదాబాద్‌లో ఓ మైనర్ బాలిక ఆత్మహత్య ఘటన తీవ్ర కలకలం రేపుతోంది. హీరోయిన్ అవ్వాలనే కలతో షార్ట్ ఫిల్మ్స్?లో అవకాశాల కోసం ప్రయత్నించిన యువతి, కొందరి వేధింపులు, బెదిరింపులు తట్టుకోలేక రెండు వారాల క్రితం ఆత్మహత్య చేసుకుందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. పోలీసులకు పలుమార్లు ఫిర్యాదు చేసినప్పటికీ స్పందన లేకపోయిందని కుటుంబ సభ్యులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పోలీసులకు ఫిర్యాదు చేసినా చర్యలు తీసుకోలేదు : హీరోయిన్ అవ్వాలనే ఆశతో సినీ రంగంలో అవకాశాల కోసం ప్రయత్నించిన ఓ యువతి జీవితం విషాదాంతమైంది. సైదాబాద్‌కు చెందిన యువతి 2024 సంవత్సరంలో బాత్‌రూమ్‌లో స్నానం చేస్తున్న సమయంలో ఓ యువకుడు రహస్యంగా వీడియోలు చిత్రీకరించినట్లు ఆరోపణలు ఉన్నాయి. అనంతరం ఆ వీడియోలను అడ్డుపెట్టుకుని కొన్ని నెలలుగా యువతిని వేధింపులకు గురిచేసినట్లు కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. ఈ వ్యవహారంపై యువతి పోలీసులకు ఫిర్యాదు చేసినప్పటికీ సరైన చర్యలు తీసుకోలేదని కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. ఇదే సమయంలో మరికొందరి యువకుల నుంచి బెదిరింపులు రావడంతో బాధితురాలు మళ్లీ పోలీసులను ఆశ్రయించినట్లు తెలిపారు. అయినా వారి నుంచి సరైన స్పందన లేకపోయిందని కుటుంబ సభ్యులు వాపోతున్నారు. సైదాబాద్‌లో మైనర్ ఆత్మహత్య మా పాపను రెండు సంవత్సరాల నుంచి లౌడ్య కుమార్?, పవన్ వేధిస్తున్నారు. మేం ఇంట్లో లేనపుడు మా పాపను కొట్టడం, రమ్మని పిలవడం చేసేవాళ్లు. సీసీ కెమెరాలో చూస్తూ మా పాప ఎక్కడికి వెళితే అక్కడికి ఫాలో చేసేవారు. ఇంకొకడు చాటింగ్ లో ఇబ్బంది పెట్టేవాడు. హ్యూమన్ రైట్స్ కమిషనర్?కు, డీజీపీకు, కమిషనర్?కు కంప్లైట్ చేశాం. ఎసీపీ సర్?ను, డీసీపీ సర్?ను కలిశాం. రాఘవేంద్ర సీఐ, వెంకటేశ్వర్లు ఎస్ఐ, సాయికృష్ణ ఎస్ఐ మమ్మల్ని హింసించారు. డబ్బులివ్వమంటే రూ.15 వేలు ఇచ్చాం. మా పాపను ఇబ్బంది పెట్టినవాళ్లకి ఉరిశిక్ష వేయాలి, అప్పుడే తనకు ఆత్మశాంతి కలుగుతుంది - మృతురాలి తల్లిన్యాయం కోసం ఎదురు చూస్తున్న తల్లి, అక్క : నిరంతర వేధింపులు, మానసిక ఒత్తిడితో తీవ్ర మనస్తాపానికి గురైన యువతి పది రోజుల క్రితం ఆత్మహత్య చేసుకున్నట్లు తెలుస్తోంది. తండ్రి లేని ఆ కుటుంబంలో తల్లి ఒంటరిగా జీవనం సాగిస్తుండగా, ఇప్పుడు కుమార్తెను కోల్పోయి న్యాయం కోసం ఎదురుచూస్తోంది. ఘటన జరిగి రోజులు గడుస్తున్నప్పటికీ ఇప్పటి వరకు నిందితులను అరెస్ట్ చేయకపోవడంపై కుటుంబ సభ్యులు, స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. యువతి మరణానికి కారణమైన వారిపై కఠిన చర్యలు తీసుకుని బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేస్తున్నారు. వేధింపులపై పోలీసులకు గతంలోనే ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదని, యువతి మరణానికి కారణమైన వారిని ఇప్పటికీ అరెస్ట్? చేయలేదని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అయితే ఈ ఆరోపణలపై పోలీసులు స్పందించాల్సి ఉంది. "మూసేసే కేసును నేను ఓపెన్ చేసి, ఎంక్వైరీ చేస్తున్నానని సీఐ సర్ చెబుతున్నారు. ఇప్పటికే చాలా ఆలస్యం అయ్యింది. కుటుంబమంతా శోక సముద్రంలో మునిగిపోయారు. ఆ అమ్మాయి వాళ్లంటికి మగబిడ్డ లాంటిది. ఆ రోజున పోలీసులు సరైన నిర్ణయం తీసుకొని కౌన్సిలింగ్ ఇచ్చి ఉంటే అమ్మాయి ఆత్మహత్య చేసుకొనేది కాదు. ఈ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి" - మహిళా సంఘం అధ్యక్షురాలుఆత్మహత్య పరిష్కారం కాదు : జీవితమన్నాక ఏదో ఓ సందర్భంలో సమస్యలు రావడం సహజమని, వాటికి సరైన రీతిలో ఆలోచిస్తే పరిష్కారమార్గాలు లభిస్తాయని నిపుణులు చెబుతున్నారు. మీకు ఆత్మహత్యకు సంబంధించిన ఆలోచనలు వచ్చినా, తీవ్ర ఒత్తిడిలో ఉన్నా, మీ సమస్యను ఎవరితోనైనా పంచుకోవాలని అనుకుంటున్నా, మీకు సహకరించేందుకు హెల్ప్ లైన్ సెంటర్లు సిద్ధంగా ఉన్నాయి. అందుకోసం స్నేహ ఫౌండేషన్ - 04424640050 (24ఇ7 అందుబాటులో ఉంటుంది) లేదా టాటా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సోషల్ సైన్సెస్ హెల్ప్‌లైన్ - 9152987821కి సంప్రదించవచ్చు. వీరు సోమవారం నుంచి శనివారం వరకు ఉదయం 8 - రాత్రి 10 గంటల వరకు అందుబాటులో ఉంటారు. వారిని సంప్రదించి మీ సమస్యలను వివరించవచ్చు. తద్వారా తగిన పరిష్కార మార్గాలను పొందవచ్చు.

# ప్రతిభ గల పేద విద్యార్థులకు స్కాలర్ షిప్స్ అందజేసిన విజయ్ దేవరకొండ

**సొంతూరుకు ఇచ్చిన మాట నిలబెట్టుకున్న హీరో విజయ్ దేవరకొండ**

**180 మంది ప్రతిభావంతులైన విద్యార్థులకు స్కాలర్‌షిప్స్**

**విజయ్ దేవరకొండ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉపకార వేతనాల పంపిణీ**

**కార్యక్రమంలో పాల్గొన్న రష్మిక మందన్న, ఎమ్మెల్యే వంశీకృష్ణ**

**తెలంగాణ వ్యాప్తంగా విస్తరించడమే తన కల అని చెప్పిన విజయ్**



ప్రముఖ సినీ నటుడు విజయ్ దేవరకొండ తన సొంతూరికి ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నారు. తన 'ది దేవరకొండ ఫౌండేషన్' ద్వారా నాగర్‌కర్నూల్ జిల్లా అచ్చంపేట డివిజన్‌లోని 45 ప్రభుత్వ పాఠశాలలకు చెందిన 180 మంది ప్రతిభావంతులైన పేద విద్యార్థులకు స్కాలర్‌షిప్స్ అందజేశారు. 9, 10వ తరగతుల్లో ఫస్ట్, సెకండ్ ర్యాంకులు సాధించిన విద్యార్థులకు ఈ ఉపకార వేతనాలు అందించారు. ఈ కార్యక్రమానికి విజయ్ దేవరకొండతో పాటు ఆయన అర్ధాంగి, నటి రష్మిక మందన్న, తల్లి మాధవి, అచ్చంపేట ఎమ్మెల్యే వంశీకృష్ణ, జిల్లా విద్యాధికారి రమేష్ తదితరులు హాజరయ్యారు. ఇటీవల తన వివాహం అనంతరం సొంత గ్రామమైన తుమ్మన్‌పేటలో ఏర్పాటు చేసిన రిసెప్షన్‌లో విజయ్ ఈ హామీ ఇచ్చారు. చెప్పిన మాట ప్రకారం ఈ కార్యక్రమాన్ని చేపట్టడంపై సర్వత్రా ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి. ఈ సందర్భంగా అచ్చంపేట ఎమ్మెల్యే వంశీకృష్ణ మాట్లాడుతూ, "ఎంత ఎత్తుకు ఎదిగినా విజయ్ దేవరకొండ తన సొంత ఊరును మర్చిపోకపోవడం ఆయన గొప్ప వ్యక్తిత్వానికి నిదర్శనం. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పేద విద్యార్థులకు అండగా నిలవడం అభినందనీయం. ఈ కార్యక్రమాన్ని ఏటా కొనసాగిస్తామని చెప్పడం సంతోషకరం" అని అన్నారు. విజయ్ ఇండస్ట్రీలో మరింత ఉన్నత స్థాయికి చేరాలని ఆకాంక్షించారు. రష్మిక మందన్న మాట్లాడుతూ, "ది దేవరకొండ ఫౌండేషన్ ద్వారా మంచి పని చేయాలనుకున్నప్పుడు, మొదట మామయ్య పుట్టిన ఊరి నుంచే ప్రారంభించాలని నిర్ణయించుకున్నాం. మీరంతా కష్టపడి చదివి మీ తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు గర్వపడేలా చేశారు. జీవితంలో గెలుపోటములు సహజం, కానీ నిరంతరం నేర్చుకుంటూ ముందుకు సాగాలి. తల్లిదండ్రులను, గురువులను గౌరవించి గొప్ప స్థాయికి ఎదగాలి" అని విద్యార్థులకు సూచించారు. విజయ్ దేవరకొండ తల్లి మాధవి మాట్లాడుతూ, "పిల్లల ఫీజులు చెల్లించడం ఎంత కష్టమో మాకు తెలుసు. పిల్లలు తమ తల్లిదండ్రుల కష్టాన్ని అర్థం చేసుకోవాలి. అదే సమయంలో, తల్లిదండ్రులు కూడా పిల్లల కలలను నిజం చేసేందుకు ప్రోత్సహించాలి. డ్యూటీ, డిసిప్లెయిన్, డివోషన్, డెడికేషన్, డిటెర్మినేషన్ అనే ఐదు 'డి'లు పాటిస్తే జీవితంలో విజయం తథ్యం" అని పేర్కొన్నారు. అనంతరం విజయ్ దేవరకొండ మాట్లాడుతూ.. "మీ విజయాన్ని సెలబ్రేట్ చేయడానికే ఈ కార్యక్రమం చేపట్టాం. మార్కుల కన్నా, వాటిని సాధించడానికి మీరు పడిన శ్రమ, ఏకాగ్రత చాలా గొప్పవి. జీవితంలో ఫోకస్, క్రమశిక్షణ ఉంటే ఏ రంగంలోనైనా విజయం సాధించవచ్చు. నేను, రష్మిక మా స్టూడెంట్ లైఫ్‌లో ర్యాంకర్స్ కాదు. కానీ మీ విజయాన్ని చూసి గర్వపడుతున్నాం. ఈసారి ఫలితాల్లో నాగర్‌కర్నూల్ జిల్లా రాష్ట్రంలో రెండో స్థానంలో నిలవడం ఆనందంగా ఉంది. ఈ ఘనత ఉపాధ్యాయులదే" అని అన్నారు. "మా తల్లిదండ్రులు ఈ ఊరితో పెంచుకున్న అనుబంధం వల్లే నేను ఈ కార్యక్రమం చేయగలుగుతున్నాను. ఇప్పుడు అచ్చంపేటలో ప్రారంభించాం. భవిష్యత్తులో నాగర్‌కర్నూల్ జిల్లా, ఆ తర్వాత తెలంగాణ వ్యాప్తంగా ఉన్న ప్రతిభావంతులైన పేద విద్యార్థులకు స్కాలర్‌షిప్స్ అందించాలనేది నా కల. ఈ ఉపకార వేతనాలు నిజమైన అర్హులకు మాత్రమే చేరేలా చూడాలని విద్యాశాఖ అధికారులను, ఉపాధ్యాయులను కోరుతున్నాను.

# మిగిలిపోయిన అన్నంతో చీజీ రైస్ బాల్స్ ఇలా చేస్తే ప్లేట్ ఖాళీ చేస్తార



వంటగదిలో మిగిలిపోయిన అన్నాన్ని వృథా చేయకుండా, రుచికరమైన చీజీ రైస్ బాల్స్‌గా మార్చే సులభమైన రెసిపీని తెలుసుకుందాం. ఈ వంటకం సాధారణ పదార్థాలతో తయారవుతుంది, సమయాన్ని ఆదా చేస్తుంది పిల్లల నుండి పెద్దల వరకు అందరికీ ఇష్టమైన స్నాక్‌గా నిలుస్తుంది. ఏడు సులభమైన స్టెప్స్ తో ఈ రెసిపీ తయారు చేయడం ఎంతో సులభం. అంతేకాదు ఆహార వృథాను తగ్గించడంలో కూడా ఇది సహాయపడుతుంది. ఈ రెసిపీని తయారు చేయడానికి మొదటగా వంటగదిలో మిగిలిపోయిన అన్నాన్ని సేకరించడం ముఖ్యం. ఇది సాదా అన్నం కావచ్చు లేదా కూరగాయలు కలిపిన అన్నం కావచ్చు. అన్నం కొంచెం పొడిగా ఉంటే, అది రైస్ బాల్స్ తయారీకి బాగా సరిపోతుంది. ఈ దశలో అన్నాన్ని ఒక పెద్ద గిన్నెలోకి తీసుకుని, దానిని చేతితో కొద్దిగా విరిచి మెత్తగా చేయాలి, తద్వారా ఇతర పదార్థాలతో కలపడం సులభమవుతుంది.

### రుచికరమైన పదార్థాలను జోడించడం

అన్నంలో రుచిని పెంచడానికి, సన్నగా తరిగిన ఉల్లిపాయలు, క్యారెట్, బీన్స్ లేదా ఇతర కూరగాయలను జోడించాలి. ఈ కూరగాయలు మిశ్రమానికి క్రంచీ టెక్స్చర్‌ను అందిస్తాయి. అలాగే, కొద్దిగా ఉప్పు, మిరియాల పొడి, మరియు గరం మసాలా వంటి సుగంధ ద్రవ్యాలు చల్లితే రుచి మరింత ఆకర్షణీయంగా మారుతుంది. ఈ దశలో అన్ని పదార్థాలను బాగా కలపడం ముఖ్యం, తద్వారా రుచి సమానంగా వ్యాపిస్తుంది.

### చీజ్‌తో రుచిని పెంచడం

ఈ రెసిపీకి ప్రత్యేక ఆకర్షణ చీజ్. మొజారెల్లా లేదా చెడ్డార్ చీజ్‌ను తురిమి అన్నం మిశ్రమంలో కలపాలి. చీజ్ రైస్ బాల్స్‌కు క్రీమీ టెక్స్చర్ మరియు రిచ్ రుచిని జోడిస్తుంది. చీజ్‌ను మిశ్రమంలో సమానంగా కలిపితే, బాల్స్ వేయించినప్పుడు లోపల మెత్తగా, బయట క్రిస్పీగా ఉంటాయి, ఇది స్నాక్‌ను మరింత ఆకర్షణీయంగా చేస్తుంది.

### మిశ్రమాన్ని బాల్స్ చుట్టడం

మిశ్రమం సిద్ధమైన తర్వాత, దానిని చిన్న చిన్న బాల్స్ గా చుట్టడం తదుపరి దశ. చేతులను కొద్దిగా నీటితో తడిచేసుకుంటే మిశ్రమం అంటుకోకుండా సులభంగా బాల్స్ గా చుట్టవచ్చు. బాల్స్ గా చిన్నగా ఉండేలా చూసుకోవాలి, తద్వారా అవి సమానంగా వేగుతాయి మరియు సర్వ్ చేయడానికి అనుకూలంగా ఉంటాయి. ఈ దశలో మిశ్రమాన్ని గట్టిగా నొక్కి ఆకారం ఇవ్వడం ముఖ్యం.

### బ్రెడ్‌క్రంబ్స్‌తో కోటింగ్ చేయడం

రైస్ బాల్స్‌ను క్రిస్పీగా మార్చడానికి, వాటిని బ్రెడ్‌క్రంబ్స్‌తో కోట్ చేయాలి. ముందుగా, బాల్స్ గా కొట్టిన గుడ్డు లేదా కార్న్‌ఫ్లోర్ మిశ్రమంలో ముంచి, ఆ తర్వాత బ్రెడ్‌క్రంబ్స్‌లో రోల్ చేయాలి. ఈ కోటింగ్ బంతులుగా గోల్డెన్ క్రస్ట్‌ను అందిస్తుంది మరియు వేయించినప్పుడు అదనపు క్రంచీనెస్‌ను జోడిస్తుంది.


### రైస్ బాల్స్‌ను వేయించడం

తయారుచేసిన రైస్ బాల్స్‌ను మీడియం వేడి నూనెలో లోతుగా వేయించాలి. నూనె చాలా వేడిగా ఉంటే బయట కాలిపోయే అవకాశం ఉంది, కాబట్టి వేడిని నియంత్రించడం ముఖ్యం. వీటిని జాగ్రత్తగా నూనెలో వేసి, అన్ని వైపులా గోల్డెన్ బ్రౌన్ రంగు వచ్చేవరకు వేయించాలి. వేగిన తర్వాత, వాటిని కాగితపు టవల్‌పై ఉంచి అదనపు నూనెను తొలగించాలి.

### సాస్‌తో సర్వ్ చేయడం

చీజీ రైస్ బాల్స్‌ను రుచికరమైన సాస్‌తో సర్వ్ చేయడం ఈ వంటకానికి అదనపు ఆకర్షణను జోడిస్తుంది. టమోటా కెచప్, మయోన్నైస్, లేదా స్పైసీ చట్నీ వంటి సాస్‌లు ఈ స్నాక్‌కు బాగా సరిపోతాయి. వేడిగా ఉన్న రైస్ బాల్స్‌ను సాస్‌తో ప్లేట్‌లో అందంగా అలంకరించి సాయంత్రం టీ సమయంలో లేదా పార్టీలలో సర్వ్ చేయవచ్చు, ఇది అందరినీ ఆకట్టుకుంటుంది.

# అవిసె గింజలు రోజూ తింటే ఆ వ్యాధి నయమవుతుందా వైద్యులు ఏమంటున్నారు



అవిసె గింజలు, ఆరోగ్య ప్రయోజనాలతో కూడిన సూపర్‌ఫుడ్‌గా పిలుస్తారు. ఇవి మన ఆహారంలో చేర్చుకోవడం వల్ల అనేక ఆరోగ్య సమస్యలను నివారించవచ్చని నిపుణులు సూచిస్తున్నారు. ఒమేగా-3 ఫ్యాటీ ఆమ్లాలు, ఫైబర్, లిగ్నాన్స్ వంటి పోషకాలతో నిండిన ఈ గింజలు గుండె ఆరోగ్యం నుండి మధుమేహ నియంత్రణ వరకు అనేక విధాలుగా ఉపయోగపడతాయి. ముఖ్యంగా మధుమేహం ఉన్నవారికి ఈ గింజలు రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో సహాయపడతాయని ఆరోగ్య నిపుణులు సూచిస్తున్నారు. అవిసె గింజల ఆరోగ్య ప్రయోజనాలను వాటిని ఆహారంలో ఎలా చేర్చుకోవాలో ఇప్పుడు తెలుసుకుందాం.. అవిసె గింజలు మధుమేహం ఉన్నవారికి గొప్ప ఆహార ఎంపికగా పనిచేస్తాయి. ఈ గింజల్లోని అధిక ఫైబర్ కంటెంట్ రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో సహాయపడుతుంది. ఫైబర్ ఆహారంలోని చక్కెర శోషణను నెమ్మదిస్తుంది, దీనివల్ల రక్త గ్లూకోస్ స్థాయిలు అకస్మాత్తుగా పెరగవు. కొన్ని పరిశోధనల ప్రకారం, రోజూ 10 గ్రాముల అవిసె గింజల పొడిని తీసుకోవడం వల్ల టైప్-2 మధుమేహం ఉన్నవారిలో ఫాస్టింగ్ బ్లడ్ షుగర్ స్థాయిలు గణనీయంగా తగ్గుతాయి. ఈ గింజలు ఇన్సులిన్ సెన్సిటివిటీని మెరుగుపరచడంలో కూడా సహాయపడతాయి, ఇది మధుమేహ నిర్వహణలో కీలకం.

### గుండె ఆరోగ్యానికి మేలు

అవిసె గింజల్లో ఆల్ఫా-లినోలెనిక్ ఆమ్లం, ఒమేగా-3 ఫ్యాటీ ఆమ్లం రూపంలో పుష్కలంగా ఉంటుంది, ఇది గుండె ఆరోగ్యాన్ని పెంపొందిస్తుంది. ఈ గింజలు చెడు కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించి, మంచి కొలెస్ట్రాల్ స్థాయిలను పెంచుతాయి. రోజూ అవిసె గింజలను తీసుకోవడం వల్ల రక్తపోటు తగ్గుతుందని పరిశోధనలు సూచిస్తున్నాయి, ముఖ్యంగా ప్రీ-డయాబెటిక్ రోగులలో సిస్టాలిక్ రక్తపోటు గణనీయంగా తగ్గుతుంది. ఈ గింజల్లోని లిగ్నాన్స్ మరియు ఫైబర్ గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గించడంలో సహాయపడతాయి, ఇవి గుండె సంబంధిత సమస్యల నివారణకు సహజమైన మార్గంగా పనిచేస్తాయి.

### జీర్ణక్రియ బరువు నియంత్రణ

అవిసె గింజల్లో ద్రావణీయ మరియు ద్రావణీయం కాని ఫైబర్ అధికంగా ఉంటుంది, ఇది జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది మరియు మలబద్ధకం సమస్యను తగ్గిస్తుంది. ఈ ఫైబర్ ఆకలిని నియంత్రిస్తూ ఎక్కువసేపు కడుపు నిండిన భావనను కలిగిస్తుంది, ఇది బరువు నియంత్రణకు సహాయపడుతుంది. అధిక బరువు లేదా ఊబకాయం ఉన్నవారికి అవిసె గింజలు ఆహారంలో చేర్చుకోవడం వల్ల శరీర బరువు మరియు బాడీ మాస్ ఇండెక్స్ తగ్గుతాయని అధ్యయనాలు సూచిస్తున్నాయి. ఈ గింజలు జీవక్రియను మెరుగుపరచడంతో పాటు, ఆరోగ్యకరమైన జీవనశైలిని ప్రోత్సహిస్తాయి.

### క్యాన్సర్ నివారణలో సహాయం

అవిసె గింజల్లో లిగ్నాన్స్ అనే శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి, ఇవి క్యాన్సర్ కణాల పెరుగుదలను నిరోధిస్తాయి. ముఖ్యంగా రొమ్ము క్యాన్సర్, పెద్దప్రేగు క్యాన్సర్ వంటి కొన్ని రకాల క్యాన్సర్‌ల ప్రమాదాన్ని తగ్గించడంలో ఈ గింజలు సహాయపడతాయని అధ్యయనాలు సూచిస్తున్నాయి. లిగ్నాన్స్ కణాల మరణాన్ని ప్రేరేపిస్తాయి మరియు గడ్డలకు రక్త సరఫరాను తగ్గిస్తాయి, ఇది క్యాన్సర్ వ్యాప్తిని నిరోధిస్తుంది. అవిసె గింజలను రోజూ తీసుకోవడం వల్ల క్యాన్సర్ చికిత్సలో ఉపయోగించే కీమోథెరపీ మందుల సామర్థ్యాన్ని కూడా పెంచుతుంది.

### చర్మం జుట్టు ఆరోగ్యం

అవిసె గింజల్లోని ఒమేగా-3 ఫ్యాటీ ఆమ్లాలు మరియు యాంటీఆక్సిడెంట్లు చర్మ ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి. ఈ గింజలు చర్మంలో తేమను నిలుపుకోవడం, చర్మం యొక్క ఒరిగిపోవడం మరియు సున్నితత్వాన్ని తగ్గించడం వంటి ప్రయోజనాలను అందిస్తాయి. అవిసె గింజలను ఆహారంలో చేర్చుకోవడం వల్ల గాయాలు త్వరగా నయం అవుతాయి మరియు చర్మం సహజమైన గ్లోను పొందుతుంది. అదే విధంగా, ఈ గింజల్లోని పోషకాలు జుట్టు ఆరోగ్యాన్ని పెంపొందిస్తాయి, జుట్టు రాలడాన్ని తగ్గిస్తాయి మరియు జుట్టును బలంగా మారుస్తాయి.

### ఎలా తీసుకోవాలి?

అవిసె గింజల పూర్తి ప్రయోజనాలను పొందడానికి, వాటిని సరైన రూపంలో తీసుకోవడం ముఖ్యం. మొత్తం గింజలు జీర్ణం కావడం కష్టం కాబట్టి, వాటిని పొడి చేసి తీసుకోవడం ఉత్తమం. ఈ పొడిని స్మూతీలు, పెరుగు, సలాడ్‌లు లేదా చపాతీ పిండిలో కలిపి తీసుకోవచ్చు. రోజుకు 1-2 టీస్పూన్ల అవిసె గింజల పొడి తీసుకోవడం సురక్షితం మరియు ప్రయోజనకరం. అయితే, మధుమేహ మందులు తీసుకునే వారు లేదా రక్తపోటు సమస్యలు ఉన్నవారు ఈ గింజలను ఆహారంలో చేర్చే ముందు వైద్యుల సలహా తీసుకోవడం మంచిది, ఎందుకంటే అవిసె గింజలు కొన్ని మందులతో సంకర్షణ చెందవచ్చు

# మామిడి పండు తొక్కలో షాకింగ్ బెనిఫిట్స్ దీంతో ఏమేం చేయొచ్చో తెలిస్తే ఇంకెప్పుడూ పడేయరు



వేసవిలో దొరికే మ్యాజికల్ ఫ్రూట్ ఏది అంటే మామిడి పళ్లే అంటారు. రుచికి రుచి ఆరోగ్యానికి ఆరోగ్యం ఇవ్వడమే కాకుండా దీని వల్ల ఇంకా ఎన్నో ప్రయోజనాలున్నాయి. మామిడి పండు తినేసి తొక్కను పడేస్తుంటాం. కానీ, తొక్కతో కూడా కొన్ని రుచికరమైన రెసిపీలను తయారు చేయొచ్చు. దీని రుచి పండు రేంజ్ కు ఏమాత్రం తీసిపోదు. అవేంటో చూద్దాం.. మామిడి సీజన్‌లో మనం ఎక్కువగా పండు గుజ్జును ఆస్వాదిస్తాం, కానీ తొక్కలను విసిరేస్తాం. అయితే, ఈ మామిడి తొక్కలతో రుచికరమైన సృజనాత్మక వంటకాలను తయారు చేయడానికి ఏడు సులభమైన రెసిపీలను పరిచయం చేస్తుంది. చట్నీలు, జామ్‌లు, రిఫ్రెషింగ్ డ్రింక్స్ మరియు స్వీట్‌ల వరకు, ఈ రెసిపీలు వంటగదిలో సమయాన్ని ఆదా చేస్తూ కొత్త రుచులను అందిస్తాయి. ఈ వంటకాలు సాధారణ పదార్థాలతో తయారవుతాయి, ఆరోగ్యానికి మేలు చేస్తాయి ఆహార వృథాను తగ్గిస్తాయి.

### మామిడి తొక్క చట్నీ

మామిడి తొక్కలతో స్పైసీ చట్నీ తయారు చేయడం ఒక అద్భుతమైన ఆలోచన. తొక్కలను చిన్న ముక్కలుగా కట్ చేసి, వెల్లుల్లి, ఆవాలు, ఎండుమిర్చి, కొద్దిగా చక్కెరతో కలిపి వేడి నూనెలో వేయించితే రుచికరమైన చట్నీ సిద్ధమవుతుంది. ఈ చట్నీ అన్నం, ఇడ్లీ, దోసెలతో సర్వింగ్ చేయడానికి అనువైనది మరియు తొక్కల్లోని ఫైబర్ జీర్ణక్రియకు సహాయపడుతుంది.

### మామిడి తొక్క జామ్

మామిడి తొక్కలను ఉపయోగించి తీపి జామ్ తయారు చేయడం మరొక సులభమైన రెసిపీ. తొక్కలను బాగా కడిగి, మెత్తగా గ్రైండ్ చేసి, చక్కెర, నిమ్మరసంతో కలిపి మందమైన అంటున ఉడికించాలి. ఈ జామ్ రొట్టె, చపాతీ లేదా టోస్ట్‌పై స్ప్రెడ్ చేసి ఆస్వాదించవచ్చు. ఇది తొక్కల్లోని విటమిన్ సి యాంటీఆక్సిడెంట్లను సంరక్షిస్తూ రుచిని అందిస్తుంది.

### మామిడి తొక్క టీ

మామిడి తొక్కలతో రిఫ్రెషింగ్ టీ తయారు చేయడం ఆరోగ్యానికి మేలు చేసే ఆలోచన. తొక్కలను ఎండబెట్టి, మెత్తగా పొడి చేసి, వేడి నీటిలో వేసి కాసేపు ఉడకనివ్వాలి. ఈ టీకి కొద్దిగా తేనె లేదా చక్కెర జోడించి సిప్ చేయవచ్చు. ఈ హెర్బల్ టీ శరీరంలోని విష పదార్థాలను తొలగించడంలో సహాయపడుతుంది మరియు రోగనిరోధక శక్తిని పెంచుతుంది.

### మామిడి తొక్క పచ్చడి

మామిడి తొక్కలతో సాంప్రదాయ పచ్చళ్లు తయారు చేయడం ఆహార ప్రియులకు అద్భుతమైన ఎంపిక. తొక్కలను చిన్న ముక్కలుగా కట్ చేసి, ఆవాలు పొడి, ఉప్పు, మిరప పొడి, నూనెతో కలిపి కొన్ని రోజులు ఎండలో ఉంచితే రుచికరమైన అచార్ సిద్ధమవుతుంది. ఈ అచార్ భోజనానికి అదనపు రుచిని జోడిస్తుంది మరియు ఎక్కువ రోజులు నిల్వ ఉంటుంది.

### మామిడి తొక్క స్మూతీ

మామిడి తొక్కలతో ఆరోగ్యకరమైన స్మూతీ తయారు చేయడం సులభమైన రిఫ్రెషింగ్ రెసిపీ. తొక్కలను బాగా కడిగి, పెరుగు, తేనె, మరియు ఇతర పండ్లతో కలిపి బ్లెండ్ చేయాలి. ఈ స్మూతీ విటమిన్లు మరియు ఫైబర్‌తో నిండి ఉంటుంది, ఉదయం లేదా సాయంత్రం స్నాక్‌గా ఆదర్శంగా ఉంటుంది.

### మామిడి తొక్క క్యాండీ

మామిడి తొక్కలతో తీపి క్యాండీ తయారు చేయడం పిల్లలు మరియు పెద్దలకు ఇష్టమైన ట్రీట్. తొక్కలను సన్నగా కట్ చేసి, చక్కెర సిరప్‌లో ఉడికించి, ఎండబెట్టాలి. ఈ క్యాండీ సహజమైన తీపిని అందిస్తుంది మరియు ఆరోగ్యకరమైన స్నాక్‌గా ఉపయోగపడుతుంది.

# ఇవి మీ ఇంట్లో ఉంటే అదృష్టం మీ వెంటే ఇక తిరుగులేదు డబ్బే డబ్బు

ఇంట్లో చేపల్ని పెంచే అలవాటు చాలా మందిలో ఉంటుంది. ముఖ్యంగా అక్వేరియంలో రంగు రంగుల చేపలు ఉండటం చూడటానికి బాగుంటుంది. కానీ కొన్ని ప్రత్యేకమైన చేపలు ఉంటే అదృష్టం కూడా కలిసివస్తుందని వాస్తు నిపుణులు చెబుతున్నారు. ఇప్పుడు వాటి గురించి తెలుసుకుందాం. డ్రాగన్ ఫిష్ ఇంట్లో పెంచితే మంచి ఫలితాలు వస్తాయని నమ్మకం ఉంది. వాస్తు ప్రకారం ఈ చేప సంపదను ఆకర్షిస్తుందని చెబుతారు. దాంతో పాటు ఇంట్లో శ్రేయస్సు పెరుగుతుంది. గోల్డ్ ఫిష్ ఉండటం వల్ల ఇంట్లో ప్రశాంతత వస్తుంది. అదృష్టం కూడా కలుగుతుంది. దీని వల్ల ధనసంపత్తి పెరిగే అవకాశం ఉందని నిపుణులు చెబుతున్నారు. ఆర్థిక ఇబ్బందులు రావు అని కూడా అంటున్నారు. బ్లాక్ మూర్ గోల్డ్ ఫిష్.. ఇది ఇంట్లో ఉన్నప్పుడు పాజిటివ్ ఎనర్జీ పెరుగుతుంది. చెడు దృష్టి ప్రభావం తగ్గుతుంది. ప్రశాంతతతో పాటు ఇంట్లో మంచి వాతావరణం ఏర్పడుతుంది. అదృష్టం కలగడం సహజమే అని అంటున్నారు. కోయ్ ఫిష్ ఇంట్లో పెంచితే అదృష్టం వస్తుందని నమ్మకం ఉంది. ఇది పాజిటివ్ శక్తిని తీసుకురాగలదు. ఈ చేప ధన లాభానికి తోడ్పడుతుంది. ఇల్లు ఆనందంగా మారుతుంది. ఫ్లవర్ హార్న్ ఫిష్.. ఈ చేపల్ని ఇంట్లో పెంచితే అదృష్టం చేకూరుతుంది. ఫెంగ్ షుయ్ లో కూడా ఈ చేపలను మంచి సంకేతంగా చెబుతారు. ఇది ఇంటికి శాంతిని తీసుకురాగలదు. మొల్లిస్ చేపలు.. నలుపు రంగు లేదా సిల్వర్ రంగులో ఉండే మొల్లిస్ చేపలు ఇంట్లో ఉన్నప్పుడు సానుకూల శక్తి చుట్టూ వ్యాపిస్తుంది. ఇంట్లో నిండుగా శుభ వాతావరణం ఏర్పడుతుంది. ఆర్థిక సమస్యలు తగ్గుతాయని చెబుతారు. ఏంజెల్ చేపలు ఇంట్లో ఉంటే మంచి అందం వస్తుంది. ఇంకా ప్రశాంతంగా అనిపిస్తుంది. అదృష్టం కూడా వస్తుందంటారు. వీటిని ఇంట్లో ఉంచితే వాతావరణం కూడా కూల్‌గా ఉంటుందట. బెట్టా ఫిష్ చాలా అందంగా కనిపిస్తాయి. ఈ చేప ధైర్యానికి ప్రతీకగా చెప్పబడుతుంది. ఇంట్లో ఉండటం వల్ల ధైర్యంగా ఉండే శక్తి పెరుగుతుంది. అదృష్టం



కూడా వెంట పడుతుంది. సానుకూలత చుట్టూ ఏర్పడుతుంది. ఇలాంటి చేపలను ఇంట్లో పెంచితే మనసుకు శాంతి, డబ్బు లాభం, అదృష్టం కలుగుతాయని చాలా మంది నమ్ముతారు. కానీ వాటిని బాగా చూసుకోవాలి. వాటికి కావలసిన శుభ్రత, తిండి పెట్టాలి. అప్పుడే ఆ మంచి ఫలితాలు నిజంగా వస్తాయి.

# ఈ పండ్లు చిన్నగున్నా మీ చర్మాన్ని మాత్రం యవ్వనంగా ఉంచుతాయి



వేసవి కాలంలో చర్మం బాగా ప్రభావితమవుతుంది. ఎక్కువ ఉష్ణోగ్రతల వల్ల చర్మం పొడిబారిపోయి మంట వస్తుంది. కానీ సరైన ఆహారం తీసుకుంటే చర్మాన్ని చల్లబరచుకోవచ్చు. వేసవిలో శరీరం హైడ్రేట్ గా ఉండటం చాలా అవసరం. అలాంటి తేమ ఉండే ఆహారాలు తీసుకుంటే చర్మం మెరిసిపోతుంది. ఎండకు తట్టుకోగల శక్తి కూడా పెరుగుతుంది. పుచ్చకాయ వేసవిలో అత్యంత ముఖ్యమైన పండు. ఇది శరీరానికి తేమను అందిస్తుంది. ఇందులో విటమిన్-ఎ, బి, సి ఉంటాయి. ఇవి చర్మాన్ని తాజాగా ఉంచుతాయి. వేసవిలో ఎక్కువ చెమట వస్తుంది. అప్పుడు ఈ పండు తినడం వల్ల శరీరంలోని నీరు తగ్గకుండా ఉంటుంది. చర్మం పొడిబారకుండా ఉండి ఆరోగ్యంగా కనిపిస్తుంది. టమాటోలో లైకోపీన్ అనే ముఖ్యమైన పదార్థం ఉంటుంది. ఇది చర్మాన్ని ఎండ నుంచి రక్షించడంలో సహాయపడుతుంది. రోజూ టమాటోను ఆహారంలో భాగంగా తీసుకుంటే చర్మం మెరుస్తూ ఉంటుంది. బయట తిరిగే వారు దీన్ని తప్పకుండా తీసుకోవాలి. ఇది సహజమైన సన్ స్క్రీన్ లా పని చేస్తుంది. పెరుగు తినడం వల్ల కడుపు శుద్ధి అవుతుంది. ఇందులో ఉండే ప్రోబయోటిక్స్ వల్ల గట్ కి మేలు కలుగుతుంది. ఇది శరీరంపై మంచి ప్రభావం చూపుతుంది. కడుపు శుద్ధి అవడం వల్ల చర్మం మీద కూడా ప్రకాశం కనిపిస్తుంది. వేసవిలో రోజూ పెరుగు తినడం వల్ల శరీరం చల్లగా ఉండి చర్మం ఆరోగ్యంగా ఉంటుంది. బెర్రీ పండ్లలో యాంటీఆక్సిడెంట్లు ఎక్కువగా ఉంటాయి. ఇవి ఫ్రీ రాడికల్స్ అనే హానికర పదార్థాలను తగ్గిస్తాయి. చర్మాన్ని లోపల నుంచి రక్షిస్తాయి. ఇంకా ఈ పండ్ల వల్ల చర్మంలో కొల్లాజెన్ ఉత్పత్తి పెరుగుతుంది. కొల్లాజెన్ పెరగడం వల్ల చర్మం గట్టిగా మెరుస్తూ ఉంటుంది. యవ్వనంగా కనిపించడానికి బెర్రీలు సహాయపడతాయి. దోసకాయ తినడం వల్ల శరీరం చల్లబడుతుంది. ఇందులో సిలికా అనే పదార్థం ఉంటుంది. ఇది చర్మాన్ని మృదువుగా ఉంచుతుంది. వేసవిలో చర్మం మంటగా అనిపించొచ్చు. అలాంటి సమయంలో దోసకాయ తినడం వల్ల చర్మం ప్రకాశవంతంగా ఉంటుంది. ఇది శరీరానికి సహజ చల్లదనం ఇచ్చే ఆహారం. వేసవిలో సరైన ఆహారంతో పాటు శుద్ధమైన నీరు తాగడం కూడా అవసరం. ఎండలో ఎక్కువ సమయం గడపడం తగ్గించాలి. తేమ ఉండే ఆహారాలు, తాజా పండ్లు, కూరగాయలు తినాలి. ఇవి చర్మాన్ని లోపల నుంచి బలంగా ఉంచుతాయి.

# అందగత్తెల ఆనందం కోసం అదిరిపోయే లుక్ కొత్తరూపు దిద్దుకున్న చారిత్రక నిర్మాణాలు



మిస్ వరల్డ్ పోటీలకు తొలిసారి తెలంగాణ ఆతిథ్య మిస్తుంది.. ఇప్పటికే హైదరాబాద్ చేరుకున్న విశ్వ వ్యాప్త అందగత్తెలు తెలంగాణలోని వివిధ ప్రసిద్ధ పర్యాటక ప్రదేశాలు, పుణ్యక్షేత్రాలను సందర్శించనున్నారు.. రాష్ట్రంలో అత్యంత ప్రసిద్ధిగాంచిన యునెస్కో గుర్తింపుపొందిన నిర్మాణం రామప్ప, వేయి స్తంభాలగుడి ఖిలా వరంగల్ సందర్శనకు వస్తుండడంతో అక్కడ ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.. ఆ చారిత్రక నిర్మాణాలను చూసి సుందరీమణులు వాహ్ అనిపించేలా కొత్త రూపుదిద్దుకున్నాయి.. విద్యుత్ దీపాల కాంతులతో వెలిగిపోతున్నాయి.. అందగత్తలను మించిన అందంతో మురిసిపోతున్న ఆ చారిత్రక నిర్మాణాలు ఎలా దగదగలాడుతున్నాయో ఓ లుక్కేయండి మిస్ వరల్డ్ పోటీలకు తొలిసారి తెలంగాణ గడ్డ వేదిక అయింది.. హైదరాబాద్ మహానగరం ఇప్పటికే విశ్వసుందరులను అబ్బురపరిచేలా కొత్త రూపుదిద్దుతుంది..ఆతిథ్యం అదరహో అనిపించింది.. ఇక ఆ సుందరిమణులు తెలంగాణ లోని ప్రసిద్ధ పర్యాటక ప్రదేశాలు, పుణ్యక్షేత్రాల సందర్శనకు రూట్ మ్యాప్ రెడీ అవ్వడంతో అక్కడ చకచకా ఏర్పాట్లు జరుగుతున్నాయి సుందరీమణుల రాక కోసం సర్వం సిద్ధమైంది..14 వ తేదీన 116 దేశాలకు చెందిన అందబామలు ఓరుగల్లు కు రాబోతున్నారు.. కాకతీయ వాసరత్వ సంపద వేయి స్తంభాలగుడి, రామప్ప, కిలా వరంగల్ పర్యాటక ప్రదేశాలను సందర్శిస్తారు..

### వేసవిలో పూల్ మఖానాని ఇలా తింటే బోలెడన్నీ బెనిఫిట్స్..!

వారికి ఘనస్వాగతం పలికి అబ్బురపోయేలా ఏర్పాట్లు చేస్తున్నారు..భారతీయ సంస్కృతి సాంప్రదాయాలు ఉట్టిపడేలా ఏర్పాట్లు జరుగుతున్నాయి.. ఖిలా వరంగల్ కోట, రామప్ప, వేయి స్తంభాలగుడి విద్యుత్ దీపాల కాంతులతో వెలిగి పోతున్నాయి.. ఖిలా వరంగల్ కోట లో సౌండ్స్ అండ్ లైటింగ్ షో ఏర్పాటు చేశారు. 116 దేశాలకు చెందిన అందమైనబామలు ప్రత్యేక వాహనాలలో 14 వ తేదీ సాయంత్రం హనుమకొండ కు చేరుకుంటారు..హనుమకొండ హరిత కాకతీయ హొటల్ లో కొంతసేపు విశ్రాంతి తీసుకొని అక్కడి సాయంత్రం 5 గంటలకు రెండు బృందాలుగా విడిపోతారు.. ఒక గ్రూప్ యూనిస్కో గుర్తింపు పొందిన రామప్ప దేవాలయం సందర్శకు వెళ్తుంది.. మరో గ్రూప్ వేయి స్తంభాల గుడి, ఖిలా వరంగల్ కోట సందర్శిస్తారు.. సుందరిమణులు సందర్శించిన పర్యాటక ప్రదేశాలన్నీ ఇప్పుడు సర్వాంగ సుందరంగా ముస్తాబయ్యాయి.. ప్రత్యేక మెనూ తో వంటకాలను రెడీ చేస్తున్నారు.. మరోవైపు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేస్తున్నారు..

# షుగర్ ఉన్నవారు రోజూ కొబ్బరి నీళ్లు తాగితే ఏమౌతుందో తెలుసా



కొబ్బరి నీళ్లు శరీరానికి శక్తిని అందించే ప్రకృతిసిద్ధమైన డ్రింక్. ఇందులో పొటాషియం, మెగ్నీషియం, ఎలక్ట్రోలైట్స్, కరిగే ఫైబర్, యాంటీఆక్సిడెంట్లు వంటి అనేక పోషకాలు పుష్కలంగా ఉంటాయి. ఇవి శరీరాన్ని హైడ్రేట్ చేయడంలో సహాయపడతాయి. వేసవి కాలంలో లేదా శ్రమ ఎక్కువగా చేసినప్పుడు కొబ్బరి నీళ్లు తాగితే శరీరానికి ఉత్సాహం లభిస్తుంది. అయితే మధుమేహం ఉన్నవారికి ఇది పూర్తిగా మంచిదా..? అనే సందేహం చాలా మందిలో ఉంటుంది. కొబ్బరి నీళ్లలో సహజంగా ఉండే ఫ్రక్టోజ్, గ్లూకోజ్ వంటి చక్కెర పదార్థాల ప్రభావం మీద శ్రద్ధ వహించాల్సిన అవసరం ఉంటుంది. ఎందుకంటే కొబ్బరి నీళ్లు తాగిన కొద్దిసేపటికే రక్తంలో చక్కెర స్థాయి కొంత మేర పెరిగే అవకాశం ఉంటుంది. కొబ్బరి నీటిలో తక్కువ కేలరీలు ఉన్నా.. ఒక్క కప్పు అంటే సుమారుగా 240 మిల్లీలీటర్లలో 6 నుంచి 7 గ్రాముల వరకు సహజ చక్కెరలు ఉండే అవకాశం ఉంటుంది. అయితే దీని గ్లైసెమిక్ సూచిక తక్కువగా ఉంటుంది. అంటే ఇది రక్తంలో చక్కెర స్థాయిని వేగంగా కాకుండా.. తక్కువ వేగంతో పెంచుతుంది. ఇదే కారణంగా కొబ్బరి నీటిని మితంగా తీసుకుంటే మధుమేహం ఉన్నవారికి పెద్ద హానీ కలగదు. మధుమేహం ఉన్నవారు కొబ్బరి నీళ్లను పూర్తిగా మానుకోవాల్సిన అవసరం లేదు. కానీ మితంగా తీసుకోవడం ముఖ్యం. ముఖ్యంగా వ్యాయామం చేసిన తర్వాత లేదా శరీరం నీటిని కోల్పోయినప్పుడు కొబ్బరి నీళ్లను తీసుకుంటే అది శక్తిని అందించడంలో సహాయపడుతుంది. అలాగే ఇందులో ఉండే పొటాషియం రక్తపోటు నియంత్రణలో సహాయపడుతుంది. దీనివల్ల హృదయ ఆరోగ్యానికి కూడా ఇది మేలు చేస్తుంది. యాంటీఆక్సిడెంట్లు ఉండటం వల్ల శరీరంలో ఉన్న హానికరమైన మూలకాలను తొలగించడంలో ఇది సహకరిస్తుంది. ఇది రోగనిరోధక శక్తిని పెంచడంలో కూడా ఉపయోగపడుతుంది. కానీ మధుమేహం ఉన్నవారు దీన్ని రోజూ అధిక పరిమాణంలో తీసుకుంటే మాత్రం రక్తంలో గ్లూకోజ్ స్థాయి పెరిగే ప్రమాదం ఉంది. అందుకే దీనిని నియంత్రిత పరిమాణంలో అవసరమైన సందర్భాల్లో మాత్రమే తీసుకోవాలి. కొబ్బరి నీళ్లు ఆరోగ్యానికి మంచివే.. అయితే మధుమేహం ఉన్నవారు దీన్ని తీసుకునేటప్పుడు ఆలోచించి, మితంగా, శరీర పరిస్థితులను గమనిస్తూ తీసుకుంటే మంచిది

# వర్షాల ఎఫెక్ట్ వందే భారత్ రైళ్ల ప్రయాణంలో మార్పులు



స్టేషన్‌కు వెళ్లే ముందు ఇది చూడండి! భారత వాతావరణ శాఖ తాజాగా తెలుగు రాష్ట్రాలకు వర్ష హెచ్చరికలు జారీ చేసింది. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని పలు ప్రాంతాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉండటంతో, వివిధ రూట్లలో నడిచే వందే భారత్ రైళ్లపై దీని ప్రభావం పడే అవకాశం ఉంది. ముఖ్యంగా హైదరాబాద్, బెంగళూరు వెళ్లే ప్రయాణికులు తమ ప్రయాణానికి ముందు రైలు సమయాలను ఒకసారి సరిచూసుకోవడం మంచిది. భారీ వర్షాల సమయంలో భద్రతా కారణాల దృష్ట్యా రైళ్ల వేగాన్ని తగ్గించడం తప్పనిసరి, దీనివల్ల ప్రమాదాలను నివారించవచ్చు. దక్షిణ మధ్య రైల్వే ప్రస్తుతం ప్రీమియం రైళ్ల రాకపోకలను నిశితంగా గమనిస్తోంది. ముఖ్యంగా కాచిగూడ - బెంగళూరు (20703), విశాఖపట్నం - సికింద్రాబాద్ (20833) వందే భారత్ సర్వీసులు ఆలస్యంగా నడిచే ఛాన్స్ ఉంది. వర్షం ప్రభావిత జిల్లాల్లో రైళ్ల వేగాన్ని తగ్గించాలని అధికారులు భావిస్తున్నారు. ఐటీ నిపుణులు, బిజినెస్ పనుల మీద వెళ్లేవారు ఎక్కువగా ఈ ఫాస్ట్ ట్రైన్స్‌పైనే ఆధారపడుతుంటారు. కాబట్టి, రైలు లైవ్ స్టేటస్ చెక్ చేసుకోవడం ద్వారా స్టేషన్లలో అనవసర రద్దీని, వేచి ఉండే సమయాన్ని తగ్గించుకోవచ్చు. హైదరాబాద్, వైజాగ్ వందే భారత్ రైళ్లపై వర్షాల ప్రభావం.. తాజా అప్‌డేట్స్ మహబూబ్‌నగర్ ప్రాంతంలో కురుస్తున్న వర్షాల వల్ల బెంగళూరు కారిడార్‌లో రైళ్ల రాకపోకలకు ఆటంకం కలుగుతోంది. హై-స్పీడ్ రైలు పట్టాల వద్ద మట్టి గట్టిగా ఉండటంతో పాటు డ్రైనేజీ వ్యవస్థ క్లియర్‌గా ఉండటం చాలా ముఖ్యం. భారీ వర్షాల వల్ల పట్టాల వద్ద నీరు నిలిచే అవకాశం ఉంది. ప్రస్తుతం ఈ ప్రాంతంలో మరిన్ని వందే భారత్ రూట్లను ప్రవేశపెట్టేందుకు అధికారులు కసరత్తు చేస్తున్నారు, దీనివల్ల చిన్న పట్టణాలకు కూడా కనెక్టివిటీ పెరుగుతుంది. అయితే, ప్రస్తుత వాతావరణ పరిస్థితుల దృష్ట్యా ప్రయాణ సమయాల్లో స్వల్ప మార్పులు ఉండవచ్చని గమనించాలి. రైలు సర్వీస్ రైలు నంబర్లు ప్రధాన రూట్ హైదరాబాద్-బెంగళూరు 20703 / 20704 కాచిగూడ - యశ్వంత్‌పూర్ వైజాగ్-సికింద్రాబాద్ 20833 / 20834 విశాఖపట్నం - సికింద్రాబాద్ సికింద్రాబాద్-వైజాగ్ 20707 / 20708 సికింద్రాబాద్ - విశాఖపట్నం రైలు షెడ్యూల్ అప్‌డేట్స్ కోసం నేషనల్ ట్రైన్ ఎంక్వైరీ సిస్టమ్ వెబ్‌సైట్ లేదా యాప్‌ను ఉపయోగించండి. ఒకవేళ రైలు బాగా ఆలస్యమైతే, మీరు పూర్తి రీఫండ్ పొందే అవకాశం ఉంటుంది. దీని కోసం ఆన్‌లైన్‌లో టికెట్ డిపాజిట్ రిసీట్ (ఀఀ=) ఫైల్ చేయాల్సి ఉంటుంది. వీకెండ్ ప్రయాణాలు చేసేవారు తత్కాల్ సీట్ల కోసం ముందుగానే ప్రయత్నించడం ఉత్తమం. రియల్ టైమ్ యాప్స్ ద్వారా రైలు ఎక్కడ ఉందో తెలుసుకుని, దానికి తగ్గట్టుగా మీరు స్టేషన్‌కు ప్లాన్ చేసుకోవచ్చు. ప్రయాణంలో అంతరాయాలు.. వందే భారత్ రీఫండ్ వివరాలు ఇవే.. సాయంత్రం వేళ స్టేషన్లలో ఉండే రద్దీని తప్పించుకోవడానికి ముందే ప్లాన్ చేసుకోండి. ప్రయాణం ముగిసిన తర్వాత వర్షంలో ఇబ్బంది పడకుండా క్యాబ్‌లను ముందుగానే బుక్ చేసుకోవడం మంచిది. రైల్వే జోన్లకు సంబంధించిన అధికారిక సోషల్ మీడియా ఖాతాలను ఫాలో అవ్వండి, అక్కడ పట్టాల పరిస్థితి మరియు రైళ్ల రాకపోకలపై ఖచ్చితమైన సమాచారం లభిస్తుంది. ఎప్పటికప్పుడు అప్‌డేట్‌గా ఉండటం వల్ల హైదరాబాద్ మరియు ఇతర నగరాల మధ్య మీ ప్రయాణం సాఫీగా సాగుతుంది. ఈ వర్షాకాలంలో ప్రయాణికుల భద్రతే రైల్వే శాఖ మొదటి ప్రాధాన్యత.

# ఆటో డ్రైవర్ నుండి రూ. ౨౦౦ కోట్ల బిజినెస్ వరకూ

## పెప్సీ, కోకాకోలాను వణికించిన 'బిందు' సత్య శంకర్!




వ్యాపార ప్రపంచంలో సక్సెస్ అవ్వడానికి చాలామంది రకరకాల సీక్రెట్ ఫార్ములాల కోసం వెతుకుతుంటారు. కానీ కర్ణాటకకు చెందిన సత్య శంకర్ విషయంలో ఆ ఫార్ములా ఎప్పుడూ ఒక రహస్యం కాదు. మన కళ్లముందే ఉన్న ఒక చిన్న ఐడియాను పట్టుకుని, ఆయన ఈరోజు దేశం గర్వించే స్థాయికి ఎదిగారు. ఇదొక అద్భుతమైన సక్సెస్ స్టోరీ . 1984లో సత్య శంకర్ ఒక కంపెనీకి సీఈఓ కాదు. ఆయన కేవలం 12వ తరగతి చదివి, ఇంట్లో డబ్బులు లేక చదువు ఆపేసిన ఒక 18 ఏళ్ల సాదాసీదా కుర్రాడు. తండ్రి ఒక చిన్న గ్రామంలో పూజారి. చదువు ఆగిపోయినా శంకర్ అధైర్యపడలేదు. పేదరికం నుండి బయటపడటానికి ఒక ప్రభుత్వ పథకం కింద లోన్ తీసుకుని ఆటోరిక్షా కొనడమే కాకుండా, డ్రైవింగ్ లైసెన్స్ తెచ్చుకున్నాడు. ట్యాక్సీ డ్రైవర్‌గా మారిన లైఫ్ ఆటో నడుపుతూ కష్టపడి లోన్ తీర్చడమే కాకుండా.. కొన్నాళ్లకే ఆటోను అమ్మి ఒక అంబాసిడర్ కార్ కొని ట్యాక్సీ డ్రైవర్‌గా మారారు. ఆ ట్యాక్సీలోనే ఆయనకు జీవితాన్ని మార్చే మొదటి క్లూ దొరికింది. ఆయన ట్యాక్సీలో ఎక్కువమంది విదేశీ పర్యాటకులు ప్రయాణించేవారు. వారు ఎక్కడికి వెళ్లినా మొదట కొనేది ప్యాకేజ్డ్ డ్రింకింగ్ వాటర్ బాటిల్ మాత్రమే. "స్వచ్ఛమైన నీటికి మార్కెట్లో చాలా డిమాండ్ ఉంది, ఇదొక మంచి బిజినెస్ అవుతుంది" అని శంకర్ మైండ్‌లో ఒక ఆలోచన బలంగా నాటుకుంది. వ్యాపారంలో అడుగులు 1988లో కారు అమ్మేసి పుత్తూరులో ఒక చిన్న ఆటోమొబైల్ స్పేర్ పార్ట్స్ షాప్ పెట్టారు. ఆ తర్వాత టైర్ల బిజినెస్, ఆపై 1994లో 'ప్రవీణ్ క్యాపిటల్' పేరుతో ఒక ఫైనాన్స్ కంపెనీని కూడా ప్రారంభించారు. పాత ఆటోలు, కార్లకు ఎవరూ లోన్లు ఇవ్వని రోజుల్లో.. తానూ ఒకప్పుడు డ్రైవర్‌నే కాబట్టి వారి కష్టాలు తెలిసి లోన్లు ఇవ్వడం ప్రారంభించి సక్సెస్ అయ్యారు. కానీ, మనసులో ఎక్కడో ఆ 'నీటి' బిజినెస్ ఐడియా అలాగే ఉంది. చివరికి 2000 సంవత్సరంలో పుత్తూరుకు దగ్గరలోని నరిమొగరు అనే గ్రామంలో ఒక ఫ్యాక్టరీ పెట్టి, కన్నడంలో చుక్క అని అర్థం వచ్చేలా 'బిందు' అనే బ్రాండ్‌తో వాటర్ బాటిళ్ల బిజినెస్ స్టార్ట్ చేశారు. జీరా సోడాతో సంచలనం ఒకసారి ఉత్తర భారతదేశ పర్యటనలో ఒక చిన్న దుకాణంలో సోడాలో జీలకర్ర పొడి, ఉప్పు కలిపి అమ్మడం శంకర్ చూశారు. "దీన్ని ఇంకా బెటర్‌గా చేసి దేశీ స్టైల్‌లో ఎందుకు ఇవ్వకూడదు?" అనుకున్నారు. అంతే, ఊరొచ్చి 'బిందు ఫిజ్ జీరా మసాలా' ను తయారు చేశారు. మొదట్లో ఈ డ్రింక్‌ను ఎవరూ పట్టించుకోలేదు. మార్కెట్‌కు 200 బాక్సులు పంపితే 100 బాక్సులు వెనక్కి వచ్చేసేవి. ఎందుకంటే మార్కెట్‌లో పెప్సీ, కోకాకోలా లాంటి అంతర్జాతీయ దిగ్గజాలు రాజ్యమేలుతున్నాయి. కానీ, శంకర్ వెనకడుగు వేయలేదు. హైవేల పక్కన ఉన్న గోడలపై పెయింటింగ్‌లు వేయిస్తూ ప్రచారం చేశారు. మెల్లగా జనాలకు ఈ లోకల్ టేస్ట్ నచ్చడం మొదలైంది. స్పైసీ ఫుడ్ తిన్న తర్వాత 'బిందు జీరా సోడా' తాగడం ఒక ట్రెండ్‌గా మారిపోయింది. టర్నోవర్ ఏకంగా రూ. 900 కోట్లకు చేరింది. ఇందులో కేవలం 'హౌస్ ఆఫ్ బిందు' (డ్రింక్స్, స్నాక్స్) నుండే రూ. 570 కోట్లు వస్తుండగా, ఫైనాన్స్ బిజినెస్ నుండి రూ. 330 కోట్లు వస్తోంది. జీరా మసాలా నుండి మ్యాంగో జ్యూస్ వరకు 55 రకాల ప్రొడక్ట్స్ వీరికి ఉన్నాయి. కర్ణాటక, తెలంగాణలలో ఫ్యాక్టరీలు ఉన్నాయి, ఆంధ్రప్రదేశ్‌లో కొత్తగా రాబోతున్నాయి. తన ఊరి వాళ్లకు ఉద్యోగాలు ఇవ్వడం, లోకల్ టేస్ట్‌ను నమ్మడమే తన సక్సెస్ సీక్రెట్ అని శంకర్ చెబుతారు. ఒకప్పుడు ఆటో నడిపిన ఈ బెల్లారే కుర్రాడు.. నేడు ఒక లగ్జరీ రోల్స్ రాయిస్ కారును కొనే స్థాయికి ఎదిగారు. పెద్ద పెద్ద డిగ్రీలు లేకపోయినా, కేవలం కష్టపడే తత్వం, ఒక చిన్న ఐడియాతో అద్భుతాలు సృష్టించవచ్చని సత్య శంకర్ నిరూపించారు.

# మార్కెట్ ఒడిదుడుకులు ,అయినా రికార్డు స్థాయిలో పెట్టుబడులు



## ఇన్వెస్టర్ల తెలివైన నిర్ణయం!

మే నెలలో ఈక్విటీ ఫండ్ ఇన్-ఫ్లోలు 40 శాతం మేర తగ్గడంతో ఇన్వెస్టర్ల సెంటిమెంట్ మిశ్రమంగా కనిపిస్తోంది. ఈ తగ్గుదల ఉన్నప్పటికీ, సిస్టమాటిక్ ఇన్వెస్ట్‌మెంట్ ప్లాన్ పెట్టుబడులు మాత్రం దాదాపు ?31,000 కోట్లతో సరికొత్త రికార్డును సృష్టించాయి. మార్కెట్ ఒడిదుడుకుల్లోనూ సామాన్య ఇన్వెస్టర్లు దీర్ఘకాలిక సంపద సృష్టికే మొగ్గు చూపుతున్నారని ఈ గణాంకాలు నిరూపిస్తున్నాయి. ఇలాంటి మార్పులను అర్థం చేసుకోవడం ద్వారా మీ పోర్ట్‌ఫోలియోను మరింత మెరుగ్గా నిర్వహించుకోవచ్చు. ప్రస్తుతం మార్కెట్ వ్యాల్యుయేషన్లు ఎక్కువగా ఉండటంతో భారతీయ ఇన్వెస్టర్లు ఒకేసారి భారీగా పెట్టుబడి పెట్టేందుకు వెనకాడుతున్నారు. దీనికి బదులుగా క్రమశిక్షణతో కూడిన ూఎౌల వైపు మొగ్గు చూపుతున్నట్లు స్పష్టమవుతోంది. ఈక్విటీ ఇన్-ఫ్లోలు మందగించినప్పటికీ, ప్రతి నెలా వస్తున్న ఈ స్థిరమైన పెట్టుబడులు మార్కెట్‌కు కొండంత అండగా నిలుస్తున్నాయి. ఆర్థిక స్వేచ్ఛను కోరుకునే నేటి యువ ప్రొఫెషనల్స్‌లో వస్తున్న పరిణతికి ఈ ట్రెండ్ ఒక నిదర్శనం. ఈక్విటీ మ్యూచువల్ ఫండ్ ఇన్-ఫ్లోలు - ూఎౌల జోరు: ఒక విశ్లేషణ తాజా గణాంకాల ప్రకారం భారత మార్కెట్లో ఇన్వెస్టర్ల ప్రాధాన్యతలు మారుతున్నాయి. రిస్క్ ఎక్కువగా ఉండే స్మాల్-క్యాప్ ఫండ్ల కంటే, తమ లాభాలను కాపాడుకోవడానికి సురక్షితమైన లార్జ్-క్యాప్ ఫండ్లకే ఇన్వెస్టర్లు ఓటు వేస్తున్నారు. ఆర్‌బీఐ వడ్డీ రేట్లను యథాతథంగా ఉంచుతున్న నేపథ్యంలో, పోర్ట్‌ఫోలియోను రీ-బ్యాలెన్స్ చేసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. ఇలాంటి వ్యూహాత్మక మార్పులు మీ రిటైర్మెంట్ ఫండ్ సురక్షితంగా ఉండేలా చేస్తాయి. నెల (2024) ూఎౌ పెట్టుబడులు (? కోట్లలో) ఈక్విటీ ఇన్-ఫ్లో ట్రెండ్ మార్చి 19,273 అత్యంత స్థిరత్వం ఏప్రిల్ 20,371 ఓ మోస్తరు వృద్ధి మే 31,000 మార్కెట్ మందగమనం కొంతమంది ఇన్వెస్టర్లు లాభాలను స్వీకరిస్తుండటంతో ఆపేసే వారి సంఖ్య స్వల్పంగా పెరిగింది. అయితే, ఇప్పుడు ఆపేస్తే దీర్ఘకాలంలో వచ్చే 'కాంపౌండింగ్' ప్రయోజనాన్ని మీరు కోల్పోయే ప్రమాదం ఉంది. పెట్టుబడిని ఆపడానికి బదులుగా, 'స్టెప్-అప్ ' ద్వారా ప్రతి నెలా కొంచెం కొంచెంగా పెట్టుబడిని పెంచడం మంచిది. దీనివల్ల మార్కెట్ ఒడిదుడుకుల భయం లేకుండా మీ ఆర్థిక లక్ష్యాలను వేగంగా చేరుకోవచ్చు. సరైన ఆర్థిక ప్రణాళిక అంటే కేవలం పన్ను ఆదా చేయడమే కాదు, అత్యవసరాల కోసం లిక్విడ్ ఫండ్లను కూడా సిద్ధంగా ఉంచుకోవడం. మార్కెట్లో రోజూ జరిగే మార్పులను చూసి ఆందోళన చెందకుండా, మీ లక్ష్యాల ఆధారంగా పెట్టుబడులు కొనసాగించాలి. ఓపికగా వేచి చూసే ఇన్వెస్టర్లకే దీర్ఘకాలంలో మంచి లాభాలు వస్తాయి. మీ పెట్టుబడులు మీ లక్ష్యాలకు అనుగుణంగా ఉన్నాయో లేదో తెలుసుకోవడానికి మీ ఆర్థిక సలహాదారుని సంప్రదించండి.

# 10 ఏళ్ల బాండ్ ఈల్డ్స్ 6.9%కి పతనం డెట్ మ్యూచువల్ ఫండ్ ఇన్వెస్టర్లకు ఇది సువర్ణావకాశమా




భారత 10 ఏళ్ల బెంచ్‌మార్క్ ప్రభుత్వ బాండ్ ఈల్డ్ ఇటీవల 6.9% స్థాయికి పడిపోయింది. డెట్ మ్యూచువల్ ఫండ్ ఇన్వెస్టర్లకు ఇది ఒక గొప్ప అవకాశం అని చెప్పాలి. సాధారణంగా బాండ్ ఈల్డ్స్ తగ్గినప్పుడు బాండ్ల ధరలు పెరుగుతాయి, దీనివల్ల నేరుగా నెట్ అసెట్ వ్యాల్యూ పెరుగుతుంది. తెలివైన ఇన్వెస్టర్లు తమ డెట్ పోర్ట్‌ఫోలియోను ఇప్పుడే సరిచేసుకోవడం ద్వారా క్యాపిటల్ గెయిన్స్ రూపంలో మంచి లాభాలు పొందవచ్చు. ద్రవ్యోల్బణం తగ్గడం, విదేశీ ఇన్వెస్టర్ల నుంచి డిమాండ్ పెరగడంతో ఈల్డ్స్ తగ్గుముఖం పట్టాయి. వడ్డీ రేట్లు స్థిరంగా ఉన్నప్పుడు లేదా తగ్గుతున్నప్పుడు లాంగ్-టర్మ్ డెట్ ఫండ్స్ సాధారణంగా మెరుగైన ఫలితాలను ఇస్తాయి. ఎందుకంటే ఎక్కువ కాలపరిమితి ఉన్న బాండ్లు వడ్డీ రేట్ల మార్పులకు అనుగుణంగా వేగంగా స్పందిస్తాయి. సాధారణ సేవింగ్స్ అకౌంట్ల కంటే గిల్ట్ ఫండ్స్ ద్వారా ఇన్వెస్టర్లు మెరుగైన రిటర్న్స్ పొందే అవకాశం ఉంది. ఈల్డ్స్ తగ్గుతున్న సమయంలో డెట్ మ్యూచువల్ ఫండ్ల ఎంపిక ఎలా షార్ట్-టర్మ్ ఫండ్స్ భద్రతను ఇస్తే, లాంగ్-డ్యూరేషన్ ఫండ్స్ ధరల పెరుగుదల ద్వారా లాభాలను సమర్థవంతంగా అందిస్తాయి. రిస్క్ మేనేజ్మెంట్ కోసం ఎప్పుడూ మీ పెట్టుబడి కాలపరిమితికి సరిపోయే ఫండ్ రకాన్ని ఎంచుకోవడం ముఖ్యం. ఈ మార్కెట్ పరిస్థితుల్లో సిస్టమాటిక్ ఇన్వెస్ట్‌మెంట్ ప్లాన్ ద్వారా పెట్టుబడి పెట్టడం వల్ల ఖర్చు సగటు అవుతుంది. అయితే, డెట్ ఫండ్ల ద్వారా వచ్చే లాభాలపై ఇప్పుడు మీ ఇన్‌కమ్ ట్యాక్స్ స్లాబ్ రేటు ప్రకారం పన్ను పడుతుందని గుర్తుంచుకోండి. మెచ్యూరిటీకి అనుగుణంగా షార్ట్ డ్యూరేషన్ ఫండ్స్ తక్కువ 1 నుంచి 3 ఏళ్లు మీ డెట్ ఇన్వెస్ట్‌మెంట్లను ప్లాన్ చేసుకోవడానికి 6.9% ఈల్డ్ స్థాయిని గమనిస్తూ ఉండటం చాలా అవసరం. క్రమశిక్షణతో కూడిన పెట్టుబడి విధానం ద్వారా అనవసరమైన క్రెడిట్ రిస్క్ తీసుకోకుండానే మార్కెట్ ర్యాలీలను అందిపుచ్చుకోవచ్చు. మీ లక్ష్యాలకు అనుగుణంగా మార్చుకోవడానికి మీ ఫైనాన్షియల్ అడ్వైజర్‌ను సంప్రదించండి. మార్కెట్‌లో వచ్చే ఇలాంటి మార్పులను తెలివిగా ఉపయోగించుకుంటే దీర్ఘకాలంలో మీ సంపదను గణనీయంగా పెంచుకోవచ్చు.

# టీసీఎస్ సంచలన నిర్ణయం 50 వేల మంది ఉద్యోగులకు క్లాడ్







ఏఐ శిక్షణ, ఇకపై జాబ్ సెక్యూరిటీ దీనిపైనే! ప్రముఖ ఐటీ దిగ్గజం టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ కీలక నిర్ణయం తీసుకుంది. తన 50,000 మంది ఉద్యోగుల కోసం 'క్లాడ్' ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ టూల్స్‌ను అధికారికంగా అందుబాటులోకి తెచ్చింది. జనరేటివ్ ఏఐ టెక్నాలజీలో గ్లోబల్ మార్కెట్‌లో పోటీని తట్టుకోవడంతో పాటు, ఉత్పాదకతను పెంచడమే లక్ష్యంగా ఈ అడుగు వేసింది. దీనివల్ల ఉద్యోగులు కోడింగ్‌ను వేగంగా పూర్తి చేయడమే కాకుండా, రోజువారీ పనులను మరింత సమర్థవంతంగా ఆటోమేట్ చేయవచ్చు. ఈ క్లాడ్ ఏఐ శిక్షణను ఎజూ ఊచీ లెర్నింగ్ ప్లాట్‌ఫామ్ ద్వారా కఠినమైన సర్టిఫికేషన్ కోర్సులతో అనుసంధానించారు. కంపెనీలో ఫ్రెషర్స్, గ్రాడ్యుయేట్ల నియామక ప్రక్రియలో కూడా ఇది పెద్ద మార్పును సూచిస్తోంది. ఇకపై టీసీఎస్‌లో స్థిరమైన ఉద్యోగం సంపాదించాలంటే లార్జ్ లాంగ్వేజ్ మోడల్స్ లో నైపుణ్యం ఉండటం తప్పనిసరి. ప్రస్తుతం సాఫ్ట్‌వేర్ డెవలప్‌మెంట్, క్వాలిటీ అస్యూరెన్స్ విభాగాల్లోని టెక్నికల్ టీమ్స్‌కు మొదటి ప్రాధాన్యత ఇస్తున్నారు. ఏఐ రాకతో వివిధ విభాగాల్లో ప్రాజెక్టులు వేగంగా పూర్తవుతాయని మేనేజ్‌మెంట్ భావిస్తోంది. గ్లోబల్ అవుట్‌సోర్సింగ్ మార్కెట్‌లో ఇతర కంపెనీల కంటే ముందుండటానికి ఇది టీసీఎస్‌కు ఒక ప్రత్యేక గుర్తింపును ఇస్తుంది. ఇంత పెద్ద సంఖ్యలో ఉద్యోగులకు శిక్షణ ఇవ్వడం ద్వారా, పాత పద్ధతుల్లో చేసే శ్రమను తగ్గించి, టెక్నాలజీ పరంగా ఎప్పటికప్పుడు అప్‌డేటెడ్‌గా ఉండాలని కంపెనీ ప్లాన్ చేస్తోంది. క్లాడ్ ఏఐ శిక్షణ - ఉద్యోగాలపై ప్రభావం ఈ ఏఐ విప్లవం వల్ల క్లయింట్‌లకు బిల్లింగ్ చేసే విధానం కూడా పూర్తిగా మారనుంది. గంటల లెక్కన బిల్లులు వేసే పాత పద్ధతి పోయి, పని సామర్థ్యం ఆధారంగా కొత్త ఆర్థిక ఒప్పందాలు వచ్చే అవకాశం ఉంది. ఇక ఉద్యోగుల వేరియబుల్ పే, వార్షిక అప్రైజల్స్ కూడా ఏఐ నైపుణ్యంపైనే ఆధారపడి ఉంటాయి. ఈ టూల్స్‌పై పట్టు సాధించిన వారికి కెరీర్‌లో మంచి గ్రోత్, దీర్ఘకాలిక జాబ్ సెక్యూరిటీ లభిస్తాయి. ూౕఎజవతీఅంవవఎవత్: 0:30 కంపెనీ ఏఐ ఫోకస్ ఏరియా టార్గెట్ స్టాఫ్ ఎజూ క్లాడ్ ఏఐ మరియు ఎజూ ఊచీ లెర్నింగ్ 50,000 మంది ఉద్యోగులు టోపాజ్ జనరేటివ్ ఏఐ ప్లాట్‌ఫామ్ మొత్తం సిబ్బంది ఔఅజూతీశీ ఖఅ360 మరియు ట్రైనింగ్ డ్రైవ్స్ 250,000 మంది ఉద్యోగులు పోటీ కంపెనీలకు టీసీఎస్ సవాల్ ఇన్ఫోసిస్, విప్రో వంటి గ్లోబల్ కంపెనీలు కూడా జనరేటివ్ ఏఐ ప్లాట్‌ఫామ్‌ల కోసం బిలియన్ల కొద్దీ పెట్టుబడులు పెడుతున్నాయి. ఈ పోటీలో తన ఆధిపత్యాన్ని నిలబెట్టుకోవడానికి టీసీఎస్ తన భారీ టాలెంట్ పూల్‌ను సిద్ధం చేస్తోంది. ఐటీ రంగంలో మనుగడ సాగించాలంటే ఆటోమేషన్ ఇప్పుడు ఒక ఆప్షన్ కాదు, తప్పనిసరి. దీనివల్ల బెంచ్ కాస్ట్ తగ్గడమే కాకుండా, క్లిష్టమైన ప్రాజెక్టులను వేగంగా డెలివరీ చేయవచ్చు. మారుతున్న పని సంస్కృతికి అనుగుణంగా ఉద్యోగులు తమను తాము మలుచుకోవాలి. సాఫ్ట్‌వేర్ ప్రొఫెషనల్స్‌కు క్లాడ్ వంటి ఏఐ టూల్స్‌పై పట్టు ఉండటం ఇప్పుడు అత్యవసరం. మాన్యువల్ వర్క్ నుంచి ఆటోమేటెడ్ సొల్యూషన్స్ వైపు అడుగులు పడుతున్న తరుణంలో ఇది ఒక వాస్తవం. టీసీఎస్ తీసుకున్న ఈ నిర్ణయం భారతీయ టెక్నాలజీ సేవల రంగంలో కొత్త ప్రమాణాలను నెలకొల్పింది.

# నామినీ లేకపోతే ఫిక్స్‌డ్ డిపాజిట్ డబ్బులు మునిగిపోతాయా




చాలా మంది కష్టపడి సంపాదించిన డబ్బును సురక్షితంగా ఉంటుందని బ్యాంకుల్లో ఫిక్స్‌డ్ డిపాజిట్ చేస్తూ ఉంటారు. అయితే, ఎఫ్‌డీ చేసే సమయంలో నామినీ పేరును యాడ్ చేయడం లేదా ఒక విల్లు రాసి ఉంచడం చాలా ముఖ్యం. ఒకవేళ ఇవి రెండూ చేయకుండానే డిపాజిట్ దారుడు అకస్మాత్తుగా మరణిస్తే, ఆ డబ్బును వారి కుటుంబ సభ్యులు తిరిగి పొందవచ్చా? బ్యాంకు నిబంధనలు ఏం చెబుతున్నాయి? ఖచ్చితంగా కుటుంబ సభ్యులు ఆ డబ్బును క్లెయిమ్ చేసుకోవచ్చు. కానీ, నామినీ లేనప్పుడు ఆ ప్రాసెస్ చాలా నెమ్మదిగా, ఎక్కువ డాక్యుమెంట్ల ఖర్చుతో , తీవ్రమైన మానసిక ఒత్తిడితో కూడుకుని ఉంటుంది. ఎందుకంటే నామినీ లేనప్పుడు, బ్యాంకు అధికారులు మొదట వచ్చిన బంధువుకు డబ్బులు చేతిలో పెట్టలేరు. దానికి కొన్ని కఠినమైన చట్టపరమైన ఆధారాలు అడుగుతారు. బ్యాంకులు అడిగే ముఖ్యమైన డాక్యుమెంట్లు ఇవే.. డిపాజిట్ దారుని మరణ ధృవీకరణ పత్రం బ్యాంకు నిర్దేశించిన క్లెయిమ్ ఫారమ్ క్లెయిమ్ చేసే వ్యక్తి గుర్తింపు, చిరునామా ఆధారాలు డాక్యుమెంట్లు) ఒరిజినల్ ఎఫ్‌డీ రసీదు లీగల్ హెయిర్ సర్టిఫికేట్ లేదా కోర్టు ఇచ్చే సక్సెషన్ సర్టిఫికేట్ . ఆర్‌బీఐ గైడ్‌లైన్స్ ఏం చెబుతున్నాయి? రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నిబంధనల ప్రకారం.. మరణించిన డిపాజిట్ దారుల క్లెయిమ్‌లను పరిష్కరించడానికి బ్యాంకులు సరళమైన, పారదర్శకమైన విధానాన్ని కలిగి ఉండాలి. ఒకవేళ నామినీ లేకపోతే, చట్టపరమైన వారసులు తమ అర్హతను నిరూపించుకోవడానికి తగిన పత్రాలను చూపించాలి. వారసులు ఒకటి కంటే ఎక్కువ మంది ఉన్నప్పుడు, సదరు ఎఫ్‌డీ మొత్తం వర్తించే వారసత్వ చట్టాల ప్రకారం పంపిణీ చేయబడుతుంది. ఇలాంటి సందర్భాలలో, మిగిలిన వారసులందరి నుండి నో-అబ్జెక్షన్ సర్టిఫికేట్ లేదా సమ్మతి పత్రాలను బ్యాంకులు అడుగుతాయి. వారసుల మధ్య ఏవైనా వివాదాలు ఉంటే మాత్రం, కోర్టు నుండి వచ్చే సక్సెషన్ సర్టిఫికేట్ లేదా కోర్టు ఆర్డర్ సమర్పించే వరకు బ్యాంకులు డబ్బును విడుదల చేయవు. ూౕఎజవతీఅంవవఎవత్: 0:22 ఒరిజినల్ ఎఫ్‌డీ రసీదు పోతే ఎలా చాలా మంది ఒరిజినల్ ఎఫ్‌డీ రసీదు కనిపించకపోతే డబ్బులు రావని కంగారుపడుతుంటారు. కానీ భయపడాల్సిన అవసరం లేదు. దీనికోసం బ్యాంకుకు ఒక లిఖితపూర్వక దరఖాస్తు ఇవ్వాలి. అందులో ఎఫ్‌డీ నంబర్, డిపాజిట్ మొత్తం, తేదీ వంటి వివరాలు (తెలిసినంత వరకు) పేర్కొనాలి. బ్యాంకు రికార్డులను పరిశీలించి, ఒక ఇండెమ్నిటీ బాండ్ పై సంతకం తీసుకున్న తర్వాత డూప్లికేట్ రసీదు ఇస్తారు లేదా క్లెయిమ్ సెటిల్ చేస్తారు. సక్సెషన్ సర్టిఫికేట్ కోసం ఎంత ఖర్చవుతుంది? కోర్టు ద్వారా సక్సెషన్ సర్టిఫికేట్ పొందడానికి అయ్యే ఖర్చు ఒక్కో రాష్ట్రంలో ఒక్కోలా ఉంటుంది. కోర్టు ఫీజు సాధారణంగా డిపాజిట్ ఆస్తి విలువలో నిర్దిష్ట శాతంగా లెక్కిస్తారు. దీనితో పాటు లాయర్ ఫీజు, నోటరీ, అఫిడవిట్ ఖర్చులు అదనం. అంతేకాకుండా, కోర్టు ప్రక్రియ ముగిసి సర్టిఫికేట్ చేతికి రావడానికి వారాల నుండి నెలల సమయం పట్టవచ్చు. అందుకే, భవిష్యత్తులో మీ కుటుంబ సభ్యులకు ఇలాంటి కష్టాలు రాకుండా ఉండాలంటే, మీ ప్రతి ఎఫ్‌డీ అకౌంట్‌కు నామినీ వివరాలను ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేయడం ఎంతో ఉత్తమం.

# ‘పెద్ది’ బాక్సాఫీస్ దూకుడు .. 9 రోజుల్లో రూ.366 కోట్ల గ్రాస్, 400 కోట్ల క్లబ్‌కు చేరువ!



మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ కథానాయకుడిగా నటించిన ‘పెద్ది’ బాక్సాఫీస్ వద్ద విజయవంతమైన ప్రస్థానాన్ని కొనసాగిస్తోంది. దర్శకుడు బుచ్చిబాబు సన తెరకెక్కించిన ఈ ఎమోషనల్ స్పోర్ట్స్ డ్రామా ప్రేక్షకుల నుంచి విశేష ఆదరణ పొందుతూ భారీ వసూళ్లతో దూసుకుపోతోంది. విడుదలైన తొలి రోజు నుంచే పాజిటివ్ రెస్పాన్స్ అందుకున్న ఈ చిత్రం ఇప్పుడు రామ్ చరణ్ కెరీర్‌లో అత్యధిక వసూళ్లు సాధించిన సోలో చిత్రంగా నిలిచే దిశగా అడుగులు వేస్తోంది.ఇప్పటికే ప్రపంచవ్యాప్తంగా సంచలన వసూళ్లు నమోదు చేసిన ‘పెద్ది’ తాజాగా మరో కీలక మైలురాయిని అందుకుంది. సినిమా విడుదలై తొమ్మిది రోజులు పూర్తయిన సందర్భంగా చిత్ర నిర్మాణ సంస్థ అధికారికంగా కలెక్షన్ల వివరాలను ప్రకటించింది. మేకర్స్ వెల్లడించిన సమాచారం ప్రకారం, ‘పెద్ది’ ప్రపంచవ్యాప్తంగా తొలి తొమ్మిది రోజుల్లో ఏకంగా రూ.366 కోట్ల గ్రాస్ వసూళ్లు సాధించింది. ఈ భారీ వసూళ్లతో రామ్ చరణ్ కెరీర్‌లో ‘పెద్ది’ రెండో అతిపెద్ద గ్రాసర్‌గా నిలిచింది. ముఖ్యంగా సోలో హీరోగా చరణ్ నటించిన చిత్రాల్లో అత్యధిక వసూళ్లు రాబట్టిన సినిమాగా ఇది రికార్డు సృష్టించింది. గ్రామీణ నేపథ్యం, క్రీడా అంశాలు, భావోద్వేగాలతో కూడిన కథ ప్రేక్షకులను ఆకట్టుకోవడంతో అన్ని వర్గాల ప్రేక్షకుల నుంచి సినిమాకు మంచి ఆదరణ లభిస్తోంది.ప్రస్తుతం వీకెండ్ బుకింగ్స్ కూడా ఆశాజనకంగా ఉన్నట్లు ట్రేడ్ వర్గాలు చెబుతున్నాయి. ముఖ్యంగా తెలుగు రాష్ట్రాలతో పాటు ఉత్తర భారతదేశం, విదేశీ మార్కెట్లలో కూడా సినిమా మంచి వసూళ్లు నమోదు చేస్తోంది. ఈ నేపథ్యంలో ‘పెద్ది’ త్వరలోనే రూ.400 కోట్ల గ్రాస్ క్లబ్‌లోకి చేరడం ఖాయమనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.తెలుగు వార్తలు వీకెండ్ ముగిసే నాటికి ఈ చిత్రం 400 కోట్ల మార్కును అందుకుంటుందా లేదా అనే అంశంపై సినీ వర్గాల్లో ఆసక్తికర చర్చ సాగుతోంది. ప్రస్తుతం మార్కెట్‌లో పెద్ద సినిమాల పోటీ లేకపోవడం, కుటుంబ ప్రేక్షకుల మద్దతు కొనసాగుతుండటం ‘పెద్ది’కి అదనపు బలంగా మారింది.ఈ చిత్రంలో రామ్ చరణ్ నటనకు ప్రేక్షకులతో పాటు విమర్శకుల నుంచి కూడా ప్రశంసలు లభిస్తున్నాయి. పాత్రలో ఆయన చూపించిన భావోద్వేగాలు, క్రీడాకారుడిగా చేసిన పరివర్తన సినిమాకు ప్రధాన ఆకర్షణగా నిలిచాయి. దర్శకుడు బుచ్చిబాబు సానా కథను తెరకెక్కించిన తీరు కూడా ప్రత్యేక ప్రశంసలు అందుకుంటోంది. ‘పెద్ది’ బాక్సాఫీస్ ప్రయాణం ఇంకా కొనసాగుతుండటంతో, రాబోయే రోజుల్లో మరిన్ని రికార్డులు సృష్టించే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఇప్పుడు అందరి దృష్టి రూ.400 కోట్ల క్లబ్‌పై నిలిచింది. ఈ మైలురాయిని సినిమా ఎంత వేగంగా చేరుకుంటుందో చూడాలి.

# తన పేరుతో సైబర్ మోసాలు.. నకిలీ నంబర్‌ను షేర్ చేస్తూ అభిమానులను హెచ్చరించిన హీరోయిన్ మీనాక్షి చౌదరి!



‘లక్కీ భాస్కర్’ సినిమా ఘనవిజయంతో టాలీవుడ్‌లో మంచి క్రేజ్ సంపాదించుకున్న కథానాయిక మీనాక్షి చౌదరి తాజాగా ఒక పెద్ద సైబర్ మోసంపై స్పందించారు. తన పేరుతో కొందరు కేటుగాళ్లు ప్రజలను, అభిమానులను బురిడీ కొట్టించడానికి ప్రయత్నిస్తున్నట్లు ఆమె గుర్తించారు. తనలా నటిస్తూ మోసాలకు పాల్పడుతున్న ఒక గుర్తుతెలియని వ్యక్తి వ్యవహారాన్ని సోషల్ మీడియా వేదికగా బయటపెడుతూ ఆమె తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు సదరు నకిలీ వ్యక్తి వాడుతున్న ఫోన్ నంబర్‌ను స్క్రీన్ షాట్ తీసి తన అధికారిక ఇన్‌స్టాగ్రామ్ స్టోరీస్‌లో మీనాక్షి పోస్ట్ చేశారు. ఈ నంబర్ నుండి ఎవరికైనా మెసేజ్‌లు లేదా ఫోన్ కాల్స్ వస్తే నమ్మవద్దని, వెంటనే ఆ నంబర్‌ను బ్లాక్ చేసి రిపోర్ట్ చేయాలని కోరారు. అది తన నంబర్ కాదని స్పష్టం చేసిన ఆమె, ఈ మోసాన్ని సకాలంలో గుర్తించి తన దృష్టికి తీసుకువచ్చిన నెటిజన్లకు, అభిమానులకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఇక సినిమాల విషయానికి వస్తే, మీనాక్షి చౌదరి ప్రస్తుతం టాలీవుడ్‌లో వరుస క్రేజీ ప్రాజెక్ట్‌లతో ఫుల్ బిజీగా ఉన్నారు. అందులో ముఖ్యంగా అక్కినేని నాగచైతన్య కథానాయకుడిగా నటిస్తున్న ‘వృషకర్మ’ చిత్రంపై సినీ ప్రియుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. కార్తీక్ దండు దర్శకత్వంలో మైథలాజికల్ థ్రిల్లర్ నేపథ్యంలో ఈ సినిమా తెరకెక్కుతోంది.



# ‘మా ఇంటి బంగారం’కు బాక్సాఫీస్ దగ్గర బిగ్ అడ్వాంటేజ్.. సమంత సినిమాకు పోటీ తగ్గిందా?

స్టార్ హీరోయిన్ సమంత రూత్ ప్రభు ప్రధాన పాత్రలో నటిస్తున్న ‘మా ఇంటి బంగారం’ సినిమా విడుదలకు సిద్ధమవుతోంది. దర్శకురాలు నందిని రెడ్డి తెరకెక్కించిన ఈ లేడీ ఓరియెంటెడ్ చిత్రంపై ఇప్పటికే ప్రేక్షకుల్లో మంచి అంచనాలు నెలకొన్నాయి. ఇటీవల విడుదలైన పోస్టర్లు, టీజర్, ప్రమోషనల్ కంటెంట్ సినిమాపై ఆసక్తిని మరింత పెంచాయి. అయితే ఇప్పుడు ఈ చిత్రానికి బాక్సాఫీస్ పరంగా మరో భారీ ప్లస్ పాయింట్ దక్కినట్లు సినీ వర్గాల్లో చర్చ జరుగుతోంది.మొదట ‘మా ఇంటి బంగారం’ విడుదల సమయంలో కొన్ని క్రేజీ సినిమాలు కూడా బరిలోకి దిగనున్నట్లు వార్తలు వినిపించాయి. ముఖ్యంగా అక్కినేని హీరో నటిస్తున్న ‘లెనిన్’ సినిమా అదే సమయంలో విడుదలవుతుందని భావించారు. అయితే తాజా సమాచారం ప్రకారం ఆ చిత్రం విడుదల వాయిదా పడే అవకాశాలు ఎక్కువగా కనిపిస్తున్నాయి. ప్యాచ్ వర్క్ పూర్తికాకపోవడం, థియేట్రికల్ బిజినెస్‌కు సంబంధించిన చర్చలు ఇంకా కొనసాగుతుండటంతో నిర్మాతలు విడుదల తేదీపై పునరాలోచన చేస్తున్నట్లు తెలుస్తోంది. సినీ వర్గాల సమాచారం మేరకు ‘లెనిన్’ జూన్ చివరి వారానికి బదులుగా జూలైలో ప్రేక్షకుల ముందుకు వచ్చే అవకాశాలు ఉన్నాయని ప్రచారం జరుగుతోంది. ఒకవేళ అదే జరిగితే ‘మా ఇంటి బంగారం’కు బాక్సాఫీస్ వద్ద పెద్దగా పోటీ ఉండకపోవచ్చని ట్రేడ్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. ముఖ్యంగా తొలి రెండు వారాల పాటు ప్రేక్షకుల దృష్టిని పూర్తిగా ఆకర్షించే అవకాశం ఈ చిత్రానికి లభించవచ్చని భావిస్తున్నారు. సినిమా విడుదలైన మొదటి వారంలో పాజిటివ్ టాక్ అందుకుంటే, రెండో వారంలో కూడా వసూళ్ల పరంగా బలంగా నిలిచే అవకాశం ఉందని విశ్లేషకులు చెబుతున్నారు. ప్రస్తుతం మార్కెట్‌లో పెద్ద సినిమాల పోటీ తగ్గడం సమంత సినిమాకు అదనపు బలంగా మారిందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. హాలీవుడ్ యాక్షన్ క్లాసిక్ ‘కిల్ బిల్’ తరహా యాక్షన్ ఎలిమెంట్స్‌ను తెలుగు కుటుంబ కథాంశంతో మేళవించి ఈ చిత్రాన్ని తెరకెక్కించినట్లు ప్రచారం జరుగుతోంది. అలాగే పాత్రలో రెండు భిన్న కోణాలు ఉండనున్నాయని, అవి కథలో కీలక మలుపులకు కారణమవుతాయని సినీ వర్గాలు చెబుతున్నాయి. దీంతో సమంత అభిమానుల్లో సినిమాపై మరింత ఆసక్తి పెరిగింది. ఈ చిత్రం సమంత కెరీర్‌లో కూడా ఎంతో కీలకమైనదిగా భావిస్తున్నారు. ఎందుకంటే స్టార్ హీరోల సహకారం లేకుండా పూర్తిగా ఆమె ఇమేజ్, నటన, కథ బలంపై సినిమా రూపొందుతోంది. లేడీ ఓరియెంటెడ్ జానర్‌లో భారీ స్థాయిలో తెరకెక్కిన ఈ చిత్రం విజయవంతమైతే సమంత కెరీర్‌లో మరో మైలురాయిగా నిలిచే అవకాశం ఉంది.

The Publisher, Editor seggem kiran kumar 8-6-128/m,TKR collage road , Nandanavanam colony, kharmanghat,Rangareddy, Telangana - 500079.
mail : vaarthasandhya@gmail.com, www.vaarthasandhya.com epaper.vaarthasandhya.com. Cell : 73961 22101 , 99517 51662.